చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

# 'కాంతితో క్రాంతి' నిరసనలో పాల్గొన్న నారా భువనేశ్వరి

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం రాత్రి టీడీపీ చేపట్టిన కాంతితో క్రాంతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి రాజమహేంద్రవరంలో పాల్గొన్నారు. ప్రమిదలు వెలిగించి భువనేశ్వరి నిరసనలో పాల్గొన్నారు. ఆమెతో పాటు స్థానిక మహిళలు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. మేము సైతం బాబు కోసం, బాబుతో మేము అంటూ మహిళలు నినాదాలు చేశారు.



చైతన్యరథం

## లేని, వేయని ఇన్నర్ రింగ్‌రోడ్‌లో

# అవినీతి ఎలా జరిగింది?



టీడీపీ జాతీయ కార్యాలయంలో 'లేని, వేయని ఇన్నర్ రింగ్ రోడ్‌లో అవినీతి ఎలా జరిగింది' అనే పుస్తకాన్ని విడుదల చేస్తున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు, పంచుమర్తి అనురాధ, నిమ్మల రామానాయుడు, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పీతల సుజాత, అశోక్ బాబు, రాకేష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి: అసలు ఉనికే లేని, వేయని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డులో అవినీతి ఎలా జరిగిందో ఈ మతిలేని ప్రభుత్వం, బుద్ధిలేని ముఖ్యమంత్రే చెప్పాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అసమర్థతను, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్నందునే ఈ దుర్మార్గపు ప్రభుత్వం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కేసులో చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపిన జగన్ సర్కార్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ నెట్ వ్యవహారాలకు సంబంధించి ఆయనపై కోర్టుల్లో మెమోలు దాఖలు చేసిందన్నారు. ఇలా ఒకదాని తర్వాత ఒకటిగా తప్పుడు కేసులతో చంద్రబాబుపై జగన్‌రెడ్డి కక్ష సాధింపులకు పాల్పడుతున్నాడన్నారు. జగన్‌రెడ్డి రాజకీయ కుట్రలను తిప్పికొట్టడంలో భాగంగా వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని టీడీపీ నిర్ణయించిందన్నారు. దానిలో భాగంగా స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు సంబంధించిన వాస్తవాలతో 'స్కిల్ పై నిందలు వేయడమంటే, యువత భవితపై దాడిచేయడమే' అన్న పుస్తకాన్ని శుక్రవారం విడుదలచేశాం. ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారానికి సంబంధించిన వాస్తవాల సమాహారమైన 'లేని, వేయని ఇన్నర్ రింగ్ రోడ్ లో అవినీతి ఎలా జరిగింది' అన్న పేరుతో ఒక పుస్తకాన్ని శనివారం విడుదల చేస్తున్నామన్నారు. ఈ పుస్తకంలో రాజధాని అమరావతి అభివృద్ధి కోసం గతంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించాలనుకున్న ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపరిచాము.. తెలుగుదేశం పార్టీ విడుదల చేస్తున్న పుస్తకాలను చదివి, వాస్తవాలు తెలుసుకొని అధికారపార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ప్రజలకు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. పుస్తకం విడుదల కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన చంద్రబాబు నాయుడిని తప్పుడు కేసులతో జైల్లో పెట్టి జగన్‌రెడ్డి శునకానందం పొందుతున్నాడని దుయ్యబట్టారు.

తన ఆలోచనలు.. పనితీరుతో చంద్రబాబు నాయుడు దేశం గర్వించేలా జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన తీసుకునే ప్రతి నిర్ణయం అనేక రాష్ట్రాలకు, వ్యవస్థలకు , వ్యక్తులకు రోల్ మోడల్ గా నిలిచిందనడం అతిశయోక్తి కాదు. అలాంటి వ్యక్తిని ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి అన్యాయంగా జైల్లో పెట్టి పైశాచికానందం పొందుతున్నాడు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ యువత జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందే తప్ప.. ఎక్కడా వీసమెత్తు అవినీతికి దానిలో ఆస్కారం లేదని మేము తొలినుంచీ చెబుతూనే ఉన్నాం. ఆ ప్రాజెక్ట్ ఏర్పాటు.. అమల్లో పైసా అవినీతి జరగలేదు. రాష్ట్రయువత శక్తి యుక్తుల్ని, మేధా సంపత్తిని ప్రపంచవ్యాప్తంగా తెలియచేయడం కోసం ముందుచూపుతో చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన ప్రాజెక్ట్‌ను జగన్‌రెడ్డి తన కక్ష సాధింపుల కోసం బలిచేశాడు. టీడీపీ అధినేతను జైలుకు పంపి 30 రోజులవుతున్నా.. ఈ ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆయన తప్పు చేశాడని రుజువు చేయలేకపోయింది. న్యాయ స్థానాల్లో ఒక్కటంటే ఒక్క ఆధారం ప్రవేశపెట్టలేకపోయింది. ఒక్క రూపాయి అవినీతి జరిగినట్టు నిరూపించలేని ఈ దద్దమ్మలు చివరకు ఏమీ తేల్చలేని తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు ఇచ్చిన విరాళాలపై పడ్డారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మంత్రులు, వైసీపీ నేతలు పదేపదే ఎందుకు లోకేశ్ ప్రస్తావన తెస్తున్నారు?

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఇసుమంతైనా జరగని అవినీతిని కనిపెట్టేందుకు నాలుగేళ్లుగా తలకిందులుగా తపస్సు చేసిన జగన్ రెడ్డి.. అతని ప్రభుత్వం...తాజాగా ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారంలో చంద్రబాబు తప్పుచేశాడని సన్నాయి నొక్కులు నొక్కడం మొదలెట్టింది. అసలు లేని ఇన్నర్ రింగ్ రోడ్ లో ఎవరైనా ఎలా తప్పుచేస్తారో ఈ మతిలేని ప్రభుత్వం...బుద్ధిలేని ముఖ్యమంత్రే చెప్పాలి. రింగ్ రోడ్ లేదు.. బొంగు రోడ్డు లేదు.. కానీ చంద్రబాబు మాత్రం తప్పుచేశాడు...ఇదీ ఈ దిక్కుమాలిన బ్యాచ్ చేస్తున్న వితండవాదన. ప్రభుత్వం చెబుతున్న ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణానికి అసలు భూసేకరణే జరగలేదు. రోడ్డే వేయలేదు. అలాంటప్పుడు చంద్రబాబు, లోకేశ్ లు తప్పు చేశారని సిగ్గులేకుండా వైసీపీ నేతలు ఎలా మాట్లాడతారు? ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసుల్ని ఎదుర్కోవడానికి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ముందస్తు బెయిల్ కావాలని లోకేశ్ హైకోర్టుని ఆశ్రయిస్తే, ఇన్నర్ రింగ్ రోడ్ కేసుకి, లోకేశ్ కు ఎలాంటి సంబంధంలేదని న్యాయస్థానానికి ఏపీ ప్రభుత్వం చెప్పింది. లోకేశ్ కు సంబంధమే లేకుంటే, పదేపదే వైసీపీ నేతలు, మంత్రులు ఎందుకు ఆయన పేరు చెబుతున్నారు? లోకేశ్ ను చూసి ఎందుకు అంతగా భయపడుతున్నారు? జగన్ సర్కార్ వ్యవస్థల్ని మేనేజ్ చేసి, దేశం మెచ్చిన నాయకుడిని, మహానుభావుడిని అన్యాయంగా 30 రోజులుగా జైల్లో పెట్టింది. ఇలాంటి చర్యలతో శునకానందం పొందుతున్న ఈ ముఖ్యమంత్రిని, అతని పార్టీని ప్రజలు వచ్చే ఎన్నికల్లో తరిమితరిమి కొట్టాలని పిలుపు నిస్తున్నాం. వైసీపీని, జగన్ రెడ్డిని బంగాళాఖాతంలో కలిపితేనే రాష్ట్రానికి, ప్రజలకు మంచిరోజులు వస్తాయని అచ్చెన్నాయుడు అన్నారు.

### సమాజశ్రేయస్సు కోరేవారు, ప్రజలపక్షాన పోరాడేవారు చంద్రబాబుకి మద్దతుగా నిలవాలి

వాస్తవాలు తెలిసిన వారు, సమాజశ్రేయస్సు కాంక్షించేవారు, నిత్యం ప్రజలపక్షాన పోరాడేవారు, మేధావులు, విద్యావేత్తలు, పౌరహక్కుల నేతలు చంద్ర బాబునాయుడిని జైలు పాలు చేయడంపై స్పందించాలి. ప్రొఫెసర్ హరగోపాల్ మాదిరే ఇతర ప్రముఖులు పెదవి విప్పాలి. తెలుగుదేశం పార్టీ చేస్తున్న ధర్మ పోరాటానికి అలాంటి వారి మద్దతు చాలాచాలా అవసరం. తండ్రి అధికారంతో వేలకోట్లు కొట్టేసి, ఆ అవినీతిని సీబీఐ, ఈడీ సంస్థలు న్యాయస్థానాల్లో రుజువు చేస్తేనే జగన్ రెడ్డి జైల్లో ఉన్నాడు. తప్పు చేశాడు కాబట్టే ప్రజలు ఛీకొడతారన్న భయంతో వారిముందుకు రాలేకపోయాడు.

జగన్ రెడ్డి జైలుకు వెళ్లినప్పుడు అతనేం చేస్తే జైల్లో ఉన్నాడో ప్రజలకు తెలుసు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని తాను బాగుపడటమే కాకుండా, తన కంపెనీలు.. తన కుటుంబ సభ్యులు.. తన బినామీలు అందరూ బాగుపడేట్టు చేశాడు. వేలకోట్ల అవినీతికి పాల్పడ్డాడని తెలుగుదేశం పార్టీనో, మరొకరో చెప్ప లేదు. జగన్‌రెడ్డి చేసిన అవినీతి మొత్తం ఆధారాలతో సహా న్యాయస్థానాల్లో నిరూపితమైంది. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆధారాలను న్యాయ స్థానాల ముందు ఉంచి, జగన్‌రెడ్డి బాగోతాన్ని బహిర్గత పరిచాయి. ఈడీ రూ.43వేల కోట్ల జగన్‌రెడ్డి ఆస్తుల్ని అటాచ్ చేసింది. ఆనాడు జగన్ తప్పుచేశాడు కాబట్టే... ప్రజల ముందుకు రాలేకపోయాడు. అతని తరుపున అతని కుటుంబసభ్యులు కూడా ప్రజలు ఛీకొడతారన్న భయంతో బయటకు రాలేకపోయారని అచ్చెన్నాయుడు చెప్పారు.

### పోలీసుల్ని అడ్డుపెట్టుకోకుంటే తాడేపల్లి ప్యాలెస్ ఎప్పుడో నేలమట్టమయ్యేది

నేడు రాష్ట్రంలో జరుగుతున్నదేమిటి? ఏ తప్పూ చేయని వ్యక్తిని, ప్రజల కోసం పాటుపడే మనిషిని, అభివృద్ధి, సంక్షేమమే రెండుకళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను, నవ్యాంధ్రప్రదేశ్ ను ప్రగతిపథాన నడిపిన వ్యక్తిని అన్యాయంగా జైల్లో పెట్టారు. దానిపై ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. పోలీసుల సాయంతో ప్రజల్ని నిలువరిస్తూ తప్పించుకుంటున్నారు గానీ.. లేకుంటే ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను నేలమట్టం చేసేవారు. గుంటూరులో అన్నిపార్టీలు కలిసి శాంతియుత ర్యాలీకి పిలుపు ఇస్తే, దాన్ని అడ్డుకోవడానికి పోలీసులు రాత్రి నుంచే అన్నిపార్టీల నేతల్ని ఇళ్ల నుంచి బయటకు రాకుండా నిర్బంధించారని అచ్చెన్నాయుడు విమర్శించారు.

### తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ హింసాత్మక ధోరణిలో ముందుకెళ్లదు

చంద్రబాబు అరెస్ట్‌పై ఉద్యమం ఉధృతం కాలేదంటున్నవారంతా ఒక్కటే తెలుసుకోవాలి. రాష్ట్రాన్ని వల్లకాడుగా మార్చడం తెలుగుదేశం పార్టీ ఉద్దేశం కాదని అర్థం చేసుకోండి. మేం చేత గాక శాంతియుత నిరసనలకు పిలుపునివ్వడం లేదు. రాష్ట్రం, ప్రజలు నష్టపోకూడదు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కూడదనే ఆలోచిస్తున్నాం. మొన్న మేం మోత మోగిద్దాం.. కార్యక్రమానికి పిలుపునిచ్చాం. ప్రజలు స్వచ్ఛందంగా వారికి నచ్చిన విధంగా మోత మోగించి నిరసన తెలిపి, చంద్రబాబుకి మద్దతిచ్చారు. అలానే గాంధీ జయంతి నాడు సత్యాగ్రహ దీక్షలకు పిలుపునిస్తే, ప్రజలు వారి ఇళ్లల్లో ఉండే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ స్ఫూర్తితోనే 'కాంతితో క్రాంతి' కార్యక్రమానికి పిలుపు ఇచ్చామన్నారు.

### 144 సెక్షన్, సెక్షన్ 30 టీడీపీ కార్యక్రమాలకు మాత్రమే వర్తిస్తాయా?

తెలుగుదేశం పార్టీ చేపట్టే కార్యక్రమాలకు మాత్రమే 144 సెక్షన్ వర్తిస్తుందా? రెండ్రోజుల్లో విజయవాడలో వైసీపీ భారీ సమావేశం పెట్టనుంది. దానివల్ల శాంతి భద్రతల సమస్యలు తలెత్తవా అని డీజీపీని ప్రశ్నిస్తున్నా. ఖాకీ దుస్తులు వేసుకోగానే సరికాదు.. చట్టం వైసీపీ వారికి మాత్రమే చుట్టమా? మేం ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, శాంతియుతంగా నిరసన తెలుపుతామని లిఖితపూర్వకంగా తెలియచేస్తున్నా కూడా పోలీసులు మా కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. సెక్షన్ 30 అనేది ఎప్పుడో చాలా విప త్కర పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే పెడతారు. అదికూడా కేవలం ఒకటి.. రెండు రోజులు మాత్రమే. కానీ జగన్‌రెడ్డి వచ్చాక నెలల తరబడి సెక్షన్ 30 అమలు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వానికి ఊడిగం చేస్తున్న పోలీసు అధికారులు, రాజ్యాంగహక్కుల్ని కాలరాస్తున్న జగన్‌రెడ్డి సర్కార్ దమనకాండపై, మా నిరసనలను అడ్డుకోవడంపై న్యాయస్థానాల్ని ఆశ్రయించబోతున్నాం. తప్పు చేసే పోలీసుల్ని న్యాయస్థానాల ద్వారానే శిక్షిస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## అవినీతిని ప్రశ్నిస్తున్నారనే చంద్రబాబుపై కక్ష కట్టి జైలుకు పంపారు

రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీని.. ముఖ్యమంత్రి చేస్తున్న అవినీతిని ప్రశ్నిస్తున్నారనే చంద్రబాబుపై కక్ష కట్టి జైలుకు పంపారు. పోలవరం నాశనమైన తీరుని.. రాష్ట్ర రైతాంగానికి జరిగిన అన్యాయాన్ని ఎత్తి చూపుతున్నారనే టీడీపీ అధినేతను జగన్‌రెడ్డి అన్యాయంగా జైలుకు పంపాడు. అమరావతి విధ్వంసం సహా, వ్యవస్థల విధ్వంసంపై బాబు గొంతెత్తడాన్ని జీర్ణించుకోలేకనే చంద్రబాబుని అన్యాయంగా జ్యుడిషియల్ కస్టడీ లో ఉంచారు. ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాలేదని, దానివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై చంద్రబాబు మాట్లాడుతున్నారనే ఆయన్ని కటకటాల పాలు చేశారు.

ఇసుక, మద్యం, మైనింగ్, ల్యాండ్ మాఫియాల ద్వారా జగన్ రెడ్డి నాలుగేళ్లలో లక్షల కోట్లు దోచేసిన వైనాన్ని పూసగుచ్చినట్టు చంద్రబాబు ప్రజలకు వివరిస్తున్నారన్న దుగ్ధతోనే ఆయన్ని జైల్లో పెట్టారు. జగన్‌రెడ్డి అవినీతిని.. వైసీపీ ప్రభుత్వ దోపిడీని నిత్యం ప్రజల్లోకి తీసుకెళ్లడమే చంద్రబాబు చేసిన నేరం. అందుకే మా నాయకుడిని అన్యాయంగా జగన్ రెడ్డి జైలుకు పంపాడు. సీఐడీ చంద్రబాబుని ఏ కేసులో అయితే అరెస్ట్ చేసిందో.. ఆ కేసులో ఆయన తప్పు చేశాడని ఇంతవరకు నిరూపించలేకపోయారు. అఖరికి అడిషనల్ అడ్వకేట్ జనరల్ కూడా న్యాయస్థానాల్లో చంద్రబాబు తప్పు చేశాడనడానికి తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చావుకబురు చల్లగా చెప్పాడని అచ్చెన్నాయుడు విమర్శించారు.

చైతన్యరథం



### యువగళం వాలంటీర్ల

# రుణం తీర్చుకోలేనిది

**ఎంతో భవిష్యత్ ఉన్న యువకులపై అక్రమంగా హత్యాయత్నం కేసులు పెట్టారు**

**బెయిల్‌పై విడుదలైన యువగళం వాలంటీర్లకు నారా భువనేశ్వరి పరామర్శ**

రాజమహేంద్రవరం: నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా పార్టీకి సేవ చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్ల సేవలు మరువలేనివని నారా భువనేశ్వరి అన్నారు. యువగళంలో లోకేష్ తో పాటు సాగుతున్నారనే కారణంతోనే వాలంటీర్లపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆమె అన్నారు. పార్టీ కోసం జైలుకు వెళ్లిన మీ రుణం తీర్చుకోలేనిదని యువగళం వాలంటీర్లను ఉద్దేశించి నారా భువనేశ్వరి అన్నారు. అనేక సవాళ్లను ఎదుర్కొని యువగళం పాదయాత్ర ప్రారంభం నుండి లోకేష్ కు వెన్నంటి ఉంటున్న యువగళం వాలంటీర్లకు భువనేశ్వరి కృతజ్ఞతలు చెప్పారు. భీమవరం నియోజకవర్గం, గునుపూడిలో యువగళం పాదయాత్రపై జరిగిన దాడి ఘటనలో 43 మంది వాలంటీర్లపైనే పోలీసులు అక్రమ కేసులు పెట్టారు. నెల రోజులుగా జైల్లో ఉన్న వీరు ఈ రోజు బెయిల్ పై విడుదల అయ్యారు. బెయిల్ పై బయటకు వచ్చిన వాలంటీర్లను నారా భువనేశ్వరి కలుసుకున్నారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు. చేయని నేరానికి జైలుకు వెళ్లడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్ల కష్టం, త్యాగం తాము ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటామని భువనేశ్వరి అన్నారు. వాలంటీర్లతో భువనేశ్వరి మాట్లాడుతూ...వాలంటీర్లపై అక్రమ కేసులు మమ్మల్ని ఎంతో బాధించాయి. మీరు జైలు నుండి విడుదల అవుతున్నారని తెలియగానే మిమ్మల్ని చూడాలని చెప్పా. దాడి చేసిన వారిని వదిలిపెట్టి మిమ్మల్ని అకారణంగా జైల్లో పెట్టారు. పార్టీకి మీరు చేస్తున్న సేవ మర్చిపోలేనిది. మీ అరెస్టుతో మీ తల్లిదండ్రులతో పాటు నేనూ ఎంతో బాధపడ్డాను" అని భువనేశ్వరి అన్నారు. సెప్టెంబర్ 5న భీమవరం నియోజకవర్గం గునుపూడిలో యువగళం పాదయాత్రపై వైసీపీ మూకలు రాళ్లదాడికి పాల్పడ్డాయి. దీనిలో యువగళం వాలంటీర్లకే గాయాలయ్యాయి. వైసీపీ అల్లరిమూకలను అదుపు చేయని పోలీసులు బాధితులైన వాలంటీర్లపైనే హత్యాయత్నం సెక్షన్ల కింద కేసులు పెట్టారు. వాలంటీర్లను సెప్టెంబర్ 6న భీమవరంలో కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది. దీంతో సుమారు నెల రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండులో ఉన్న వాలంటీర్లు శనివారం బెయిల్ పై విడుదల అయ్యారు.

### నిర్బంధాలను అధిగమించిన ధర్మాగ్రహం

# దద్దరిల్లిన గుంటూరు!

గుంటూరు: పోలీసుల నిర్బంధాన్ని దాటుకుని మరీ గుంటూరు నగరంలో టీడీపీ, మిత్రపక్షాలు శనివారం ధర్మాగ్రహ శాంతి ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీ సందర్భంగా గుంటూరు నగరంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ర్యాలీ నిర్వహించ తలపెట్టిన ప్రాంతం రణరంగంలా మారింది. ర్యాలీ జరగకుండా అడ్డుకునేందుకు వేల సంఖ్యలో పోలీసులు మోహరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం గుంటూరు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి మార్కెట్ సమీపంలోని హిమాని సర్కిల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ధర్మాగ్రహ శాంతి ర్యాలీ జరపాలని టీడీపీ నేతలు నిర్ణయించారు. దీనికి జనసేన, సీపీఐ, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు ప్రకటించారు.ఆంక్షలు ధిక్కరించి ర్యాలీలో పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని, ర్యాలీలు, సభలు నిషిద్ధమని ప్రకటించారు. పలువురు నేతలకు నోటీసులు అందజేశారు. టీడీపీ, జనసేన, సీపీఐ నేతలను ఎక్కడికక్కడ గృహ నిర్బంధాలు చేశారు. అయితే పలువురు నేతలు పోలీసుల ఎత్తుగడలు పసిగట్టి ముందుగానే రహస్య ప్రాంతాలకు వెళ్లిపోయారు. కాగా పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ర్యాలీ జరిగి తీరుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు ప్రకటించారు. కార్యకర్తలు, చంద్రబాబు అభిమానులు అనుకున్న సమయానికి ర్యాలీ ప్రారంభమయ్యే లాడ్జి సెంటర్‌కు చేరుకోవాలని పిలుపు ఇచ్చారు. దీంతో నాయకులతో పాటు వేల సంఖ్యలో టీడీపీ, జనసేన వామపక్ష కార్యకర్తలు లాడ్జి సెంటర్‌కు చేరుకున్నారు. టీడీపీ నాయకులు నక్కా ఆనందబాబు, ధూళిపాళ్ల నరేంద్ర, జీవీ ఆంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్, కోవెలముడి రవీంద్ర(నాని), నజీర్ అహ్మద్, కనపర్తి శ్రీనివాస రావు, మద్దిరాల మ్యాని, బుచ్చి రాంప్రసాద్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, మన్నవ మోహనకృష్ణ తదితరులు పోలీసుల వలయాన్ని ఛేదించుకుని ర్యాలీలో పాల్గొన్నారు. సామాన్య ప్రజలు, మహిళలు భారీగా తరలి వచ్చారు. ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన అమరావతి మహిళా రైతులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వైఖరిని టీడీపీ, జనసేన, సీపీఐ నేతలు ఖండించారు.

చంద్రబాబుకు మద్దతుగా రోడ్లపైకి వచ్చినవారిని పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నప్పటికీ వేలసంఖ్యలో జనం ర్యాలీ జరిగే ప్రాంతానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వేలాదిమంది కార్యకర్తలు,సామాన్య ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం నుంచి దాదాపు 24 గంటల పాటు పోలీసు పహారాలు, నిర్బంధాలు, నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురి చేశారన్నారు. పేపర్లలో,మీడియాలలో టీవీలలో ఈ ధర్మాగ్రహ శాంతి ర్యాలీకి అనుమతి లేదు, ఎవరూ రావద్దు, వస్తే అరెస్టు చేస్తాము అని ప్రకటనలు ఇస్తూ భయానక వాతావరణం సృష్టించారు. పోలీసులు అనేక ఆంక్షలు విధించారు. ఇంతకు ముందు ఎప్పుడూ కూడా లేని విధంగా నిర్బంధం అమలు చేశారు.

వాటన్నిటినీ తట్టుకొని, లెక్కచేయకుండా బాబుతో నేను సైతం అంటూ భారీగా తరలివచ్చిన జనంతో రాజ్యాంగ బద్ధంగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ధర్మాగ్రహ ర్యాలీ జరిగిందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లేలా గుంటూరులో ర్యాలీ జరిగిందన్నారు. దాదాపు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న రెండు వేల మంది పోలీసులను ర్యాలీ జరిగే దారి మొత్తంలో మోహరించారు. అయినా ప్రజలు లెక్కచేయకుండా వాళ్ళ కసిని, ఆవేశాన్ని చంద్రబాబు నాయుడు అరెస్టు పట్ల ఉన్న వ్యతిరేకతను స్పష్టంగా చూపించారు అనేది ర్యాలీ ద్వారా నిరూపితమైంది. అయితే పై స్థాయిలోని పోలీసు అధికారులు ఏ విధంగా ప్రవర్తించినా కూడా కింద స్థాయిలో ఉన్న పోలీసులు కూడా చాలా బాధపడుతున్నారనే విషయం ఈరోజు స్పష్టంగా కనిపించిందని ఆనంద్ బాబు అన్నారు. పోలీస్ శాఖను శాఖను ఏ విధంగా దుర్మార్గంగా వినియోగిస్తున్నారో అనేది కసి, బాధ వాళ్ళలో కూడా కనిపించిందన్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టిన ఏమీ చేయలేరు. ఇంతకంటే పెద్ద పెద్ద ఉద్యమాలు చాలా జరిగాయి. స్వాతంత్ర పోరాటం ఉద్యమం జరిగింది. అహింసతో స్వాతంత్రం సాధించుకున్న దేశం భారతదేశం. అటువంటి దేశంలో ఈరోజు ఒక దుర్మార్గుడు, దుష్టుడు, నేర స్వభావం కలిగిన వాడు అధికారంలోకి వచ్చి మనము రాసుకున్న రాజ్యాంగాన్ని కాలరాస్తున్నాడు. ఈరోజు జరిగిన ర్యాలీలో ప్రజలందరూ వారి సత్తా చూపించారు. ఈ ర్యాలీ జరగకుండా ఎన్నో అడ్డంకులు, ఆటంకాలు సృష్టించారు. మా నాయకులందరూ కూడా పోలీస్ ఆంక్షలు. వాళ్ళ నిబంధనలకు దొరకకుండా ఇల్లు వదిలి తప్పించుకొని తిరగాల్సి వచ్చింది. నడిపించే నాయకుడు లేకపోయినా కార్యకర్తలు స్వచ్ఛందంగా అనుకున్న సమయానికి రోడ్లమీదకు వచ్చి చేసిన ర్యాలీ నభూతో న భవిష్యత్ అని ఆనంద్ బాబు అన్నారు. చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ కేసులకు కచ్చితంగా రాబోయే రోజుల్లో బదులు తీర్చుకుంటామని స్పష్టం చేశారు.



**నటరత్న**

**భారత ప్రధాని లాల్‌బహద్దూర్ శాస్త్రిగారి నుండి 24 నవంబర్ 1964లో 'నటరత్న' బిరుదు అందుకున్న అన్న ఎన్.టి.ఆర్.**

**- టి.డి.జనార్ధన్**

# పోలీసుల తీరు రాజ్యాంగ విరుద్ధం

**శాంతిర్యాలీకి అనుమతి నిరాకరణపై డీజీపీకి వర్ల లేఖ**



అమరావతి: శాంతియుతంగా చేపట్టే ర్యాలీలకు సైతం పోలీసులు అనుమతులివ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆక్షేపించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గుంటూరులో చేపట్టదలచిన శాంతి ర్యాలీకి అనుమతి నిరాకరణపై రాష్ట్ర డీజీపీకి శనివారం వర్ల లేఖ రాశారు. శాంతియుత నిరసనలు చేపట్టేందుకు కూడా ప్రజ లకు హక్కు లేదా అని ప్రశ్నించారు. శాంతి ర్యాలీలకు సైతం అనుమతులు నిరాకరించడం చూస్తుంటే మనం వలసవాద పాలనలో ఉన్నామా అని సందేహం కలుగుతోంది. శాంతి ర్యాలీకి అనుమతి నిరా కరించడం రాజ్యాంగంలోని పొందుపరిచిన ప్రాథమిక హక్కులను నిరాకరించడమే. రాష్ట్రంలో వలసవాద పాలన నాటి పోలీసు రాజ్యం నడుస్తోందా? తెలుగు ప్రజలకు భారత రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కు లేదా? స్వేచ్ఛగా శాంతియుతంగా మీటింగ్ కూడా పెట్టుకోకూడదా? ఇప్పటికైనా డీజీపీ కలుగజేసుకుని ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు రాష్ట్రంలో అమలయ్యేలా చూడాలని వర్ల రామయ్య కోరారు.


**మన చంద్రన్న**
అభివృద్ధి, సంక్షేమ విజనరీ

**వైద్య సిబ్బంది నియామకం**

ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండటం కోసం 4,907 డాక్టర్లు, 4,977 నర్సులు, 7,599 పారామెడికల్ సిబ్బందిని నియమించారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్





**రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?**

224 99% హామీల అమలు అంటే ఇదేనా?




వైఎస్సార్ జలయజ్ఞం

- పోలవరం, పూలసుబ్బయ్య వెలిగొండ సహా అన్ని ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

నేడు

పోలవరం టీడీపీ 70% పూర్తి చేస్తే, నాలుగున్నరేళ్లలో మిగిలిన పనులను కూడా పూర్తి చేయలేదు. వెలిగొండను కూడా అటకెక్కించాడు.

**జలయజ్ఞం పూర్తి చేస్తానని మోసం చేసిన రైతు ద్రోహి జగన్**

# గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం!

- కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమంలో నినదించిన తెలుగుదేశం
- చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండించిన పార్టీ నేతలు, కార్యకర్తలు
- ఇళ్లలో లైట్లు ఆపి కొవ్వొత్తులు, సెల్ ఫోన్ లైట్లతో నిరసన, స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు






అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున కాంతితో క్రాంతి కార్యక్రమం చేపట్టారు. వృద్ధుల నుంచి చిన్న పిల్లల వరకు గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం అంటూ ఇళ్లలో లైట్లు ఆఫ్ చేసి కొవ్వొత్తులు, కాగడాలు, సెల్ ఫోన్ లైట్లతో నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల బయట, వాకిళ్లు, వీధుల్లో దీపాలు వెలిగించారు. రోడ్లపై వాహనాల లైట్లు బ్లింక్ చేసి తమ నిరసన తెలిపారు.

మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం అంటూ సాయంత్రం 7 గంటల నుంచి 7.05 గంటల వరకు లైట్లు ఆపి కొవ్వొత్తులు, కాగడాలు, సెల్‌ఫోన్ లైట్లతో నిరసన తెలిపారు. ద్విచక్ర వాహనాలు,బైక్‌లపై ఉన్నవారు తమ వాహనాల హెడ్ లైట్స్‌ను ఆన్, ఆఫ్ చేసి నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చె న్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు, వర్ల రామయ్య, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, పంచుమర్తి అనూరాధ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావ పీతల సుజాత, నర్సరావు పేట పార్లమెంట్ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, విజయ వాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షుడు గోనుగుంట్ల కోటే శ్వరరావుతోపాటు పెద్దఎత్తున నేతలు,కార్యకర్తలు, ప్రజ లు పాల్గొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఢిల్లీలో దీపాలు వెలిగించి నిరసన తెలిపారు. సేవ్ ఆంధ్రప్రదేశ్, సేవ్ డెమోక్రసీ.. అంటూ నినాదాలు చేశారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో కాంత్రితో క్రాంతి పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొవ్వొత్తులు, మొబైల్ టార్చ్ వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున చంద్రబాబు అభిమానులు పాల్గొన్నారు. రోడ్లపై వాహనాల లైట్లు బ్లింక్ చేస్తూ నిరసన తెలిపారు. ఇళ్ల బయట, వాకిళ్లు, వీధుల్లో దీపాలు వెలిగించి ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.







## బిల్డప్ సీఎం జగన్ 27 సార్లు ఢిల్లీవెళ్లి సాధించిందేమిటి: పంచుమర్తి

### ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, ట్రిపుల్ ఐటీ నిధులు, వెనుకబడిన జిల్లాల రూ. 1400 కోట్ల ప్యాకేజీ ఏమైంది?

### వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సులో జగన్ పచ్చి అబద్ధాలు

అమరావతి: సీఎం తాజా ఢిల్లీ పర్యటనతో రాష్ట్రానికి ఒనగూరిన ప్రయోజనం ఏమిటి, బిల్డప్ సీఎం జగన్ ఇప్పటికి 27 సార్లు ఢిల్లీ వెళ్లి సాధించిందేమిటని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రశ్నించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... సీఎం ఇన్నిసార్లు ఢిల్లీకి కెళ్లి ఏం సాధించారని నిలదీశారు. ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, ట్రిపుల్ ఐటీ నిధులు, వెనుకబడిన జిల్లాల రూ.1400 కోట్ల ప్యాకేజీ ఏమైంది? పెట్రో కాంప్లెక్స్, తిరుపతి ఐఐఆర్‌కి నిధులు ఏమయ్యాయి? వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సులో జగన్ పచ్చి అబద్ధాలు చెప్పారు. 9,371 ఎకరాల్లో గంజాయి ధ్వంసం చేశామని చెప్పారు. వాటి రుజువులు ఏవి? ఫొటోలున్నాయా? విజువల్స్ ఏమయ్యాయి? రాష్ట్రంలో నిజంగా గంజాయిని అరికడితే బెంగళూరు, ఉత్తరప్రదేశ్, కేరళ, ఢిల్లీ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ల్లో పట్టుబడ్డ గంజాయి ఏపీ నుంచే వచ్చిందని అక్కడి పోలీసు అధికారులు ఎందుకు చెబుతారు? బెంగళూరులో కస్టమ్స్ అధికారులు ఓ పార్సిల్ ను పరిశీలిస్తే 4.49 కిలోల ఎఫిడ్రిన్ అనే మత్తు పదార్థం దొరికింది. ఇది విజయవాడ భారతీ నగర్ లోని కొరియర్ సంస్థ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్టు గుర్తించారు. గతంలో గుజరాత్ ముంద్రా



పోర్టులో అఫ్ఘనిస్తాన్ నుండి ఇరాన్ ద్వారా బెజవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీ పేరుతో రవాణా చేస్తున్న రూ. 72 వేల కోట్ల విలువైన హెరాయిన్ పట్టుబడింది వాస్తవం కాదా? ఉత్తరాంధ్ర ప్రజల్ని నాశనం చేసి గంజాయి పండించి వైసీపీ ఎమ్మెల్యేలు కోట్లు కొల్లగొడుతున్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుదే. జీ20 సదస్సులో అరకు కాఫీని విదేశీ ప్రతినిధులకు గిఫ్ట్‌గా ఇచ్చినందుకు చంద్రన్నకు పాదాభివందనం. అలాంటి ఉత్తరాంధ్రని గంజాయితో నాశనం చేస్తూ...కేంద్రానికి తప్పుడు నివేదికలిస్తారా? గంజాయికి బానిసలై తాడేపల్లి సీఎం ఇంటి పక్కనే రైల్వే ట్రాక్ పై ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రంలో ఒక్క గంజాయే కాదు కొకైన్, ఎఫిడ్రిన్ వంటి డ్రగ్స్ మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోతోంది. రాష్ట్రంలో పరిస్థితి ఈ విధంగా ఉంటే సీఎం జగన్ ఢిల్లీలో అబద్దాలు చెప్పటం సిగ్గుచేటు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

సీఎంకి సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. రాయలసీమ ఎండిపోయేలా తీర్మానం చేస్తే...కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ హెకావత్‌ని ఎందుకు కలవలేదు? కలవాల్సింది ఇరిగేషన్ మంత్రినా? లేక నిర్మలా సీతారామన్‌నా? వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడేందుకు, తన కేసుల మాఫీ కోసమే సీఎం ఢిల్లీ పర్యటనలు. ఢిల్లీ వెళ్లిన సీఎం ట్రిబ్యునల్ గురించి ప్రధానిని కలవకుండా అక్కడే ఉండి ఆయనకు లేఖ రాయడం ఏంటి? సీమను ఎడారి చేసేలా నిర్ణయాలు జరుగుతున్నా...జగన్ మాత్రం ఏమీ పట్టనట్టున్నారు. సీమకు జగన్ చేస్తున్న అన్యాయం ప్రజలకు అర్థమైంది. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పంచుమర్తి అనురాధ స్పష్టం చేశారు.

## ట్విట్టర్‌లో 4వ స్థానంలో..

ట్విట్టర్‌లో శనివారం రాత్రి కాంతితో క్రాంతి ఫర్ సీబీఎన్ అనే యాష్ టాగ్ దేశవ్యాప్తంగా 4వ స్థానంలో ట్రెండ్ అయింది. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ.. చేపట్టిన కాంతితో క్రాంతి కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ ట్విట్టర్ వేదికగా కాంతితో క్రాంతి ఫర్ సీబీఎన్ అనే యాష్ టాగ్‌తో వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్స్ వేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తెలుగు ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు.



చైతన్యరథం

# పదేపదే అబద్ధాలు.. నిజమని నమ్మించే కుట్రలు

## ఐఆర్ఆర్‌పై జగన్ ప్రభుత్వానిది దుష్ప్రచారమే: బొండా ఉమా

అమరావతి: కేవలం కాగితాల వరకే పరిమితమైన అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) ప్రాజెక్ట్ పై వైసీపీ ప్రభుత్వం, జగన్‌రెడ్డి పసలేని ఆరోపణలు చేస్తూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు బొండా ఉమా మహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలందరి అభీష్టంతో రాష్ట్ర రాజధానిగా అమరావతిని ప్రకటించిన చంద్రబాబు నాయుడు, ఆ మహానగరం నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో రాజధాని ప్రాంతంలో ఎలాంటి రవాణా సమస్యలు రాకూడదని భావించి, ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మించాలనే ఆలోచన చేశారని, కానీ అది కేవలం ప్రతిపాదనల దశలోనే ఆగిపోయిందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం బొండా ఉమా విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి.. అతని నీతిమాలిన ప్రభుత్వం వేయని ఇన్నర్ రింగ్‌రోడ్ గురించి నోటికొచ్చినట్టు దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్‌ను హెరిటేజ్ సంస్థ భూముల కోసం మార్చారని, లోకేశ్ ఈ వ్యవహారంలో ప్రధానభూమిక పోషించాడని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ అదంతా పచ్చి అబద్ధం. హెరిటేజ్ సంస్థ తమ వ్యాపార కార్యకలాపాల కోసం ఎప్పుడో 2014, మార్చిలో అమరావతి ప్రాంతంలోని కంతేరులో 9.17 ఎకరాల భూమి కొనుగోలు చేసింది. భూములు కొనే సమయానికి అప్పుడు రాష్ట్రంలో ఇంకా ఎన్నికలు జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఆ భూములు కొనుగోలు వ్యవహారానికి సంబంధించిన నిర్ణయం హెరిటేజ్ సంస్థ బోర్డ్ మీటింగ్‌లో తీసుకుంది. హెరిటేజ్ సంస్థ కొన్నభూమిలో దాదాపు పావు వంతు భూమి అంటే 2.15ఎకరాలు ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో పోతుందని, ఆ రోడ్ అలైన్‌మెంట్ డ్రాఫ్టును బట్టే తెలుస్తోంది. నిజంగా జగన్‌రెడ్డి.. అతని ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నట్టు హెరిటేజ్ భూముల కోసమే ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్‌మారిస్తే..చూస్తూ చూస్తూ ఆసంస్థ 2ఎకరాల భూమి పోగొట్టుకుంటుందా? లోకేశ్ అధికారంలో ఉండి ఆసంస్థకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే,సంస్థ భూములు పోయేలా ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను తయారు చేయించేవారా? కాబట్టి ఈప్రభుత్వం.. ముఖ్యమంత్రి..వారికి ఊడిగం చేసే నీలి మీడియా చేస్తున్న ప్రచారమంతా అవాస్తవమని తేలిపోతోందని బొండా ఉమా స్పష్టం చేశారు.

మాజీ మంత్రి నారాయణకు, లింగమనేని సంస్థకు ఉన్న భూముల విలువ పెంచేలా ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ తయారుచేశారంటున్న వాదన కూడా పచ్చి అబద్ధం. మాజీ మంత్రి నారాయణ, ఆ సంస్థ ఎప్పుడో 1980ల్లోనే విజయవాడ-గుంటూరు మధ్యలో భూములు కొన్నారు.అవేమీ రాష్ట్ర విభజనకు ముందో.. తర్వాతో కొన్నవి కావు. కానీ వారి భూములకు..ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ కు ఈ ప్రభుత్వం ముడి పెట్టి విషప్రచారం చేస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సంస్థలకు ఇన్నర్‌రింగ్‌రోడ్ ప్రతిపాదనలు ఇచ్చినందుకు నాడు సీ.ఆర్.డీ.ఏ కమిటీ చెల్లించిన ఫీజు కేవలం రూ.15 లక్షలు మాత్రమే. ప్రముఖ అంతర్జాతీయ సంస్థ లైన సుర్బానా జురాంగ్, స్టుప్ అనే సంస్థలు అమరావతి నిర్మాణ ప్రణాళికల్లో కీలకంగా వ్యవహరించడంతో, ఆ సంస్థలకే నాటి టీడీపీ ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ ప్రణాళికలు కూడా తయారుచేయమని చెప్పింది. దాని కోసం నాడు సీ.ఆర్.డీ.ఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆ సంస్థకు రూ.15లక్షల ఫీజుని చెల్లించింది. ఆ సొమ్మేమీ చంద్రబాబునాయుడు ఏకపక్షంగా తనకు తాను చెల్లించలేదు. ఫీజురూపంలో వందలకోట్లు చెల్లించారని చేస్తున్న ప్రచారం అంతా అవాస్తవమే. సదరు సంస్థలు ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సంబంధించి 2017, ఫిబ్రవరి 8వ తేదీన మూడు ప్రతిపాదనలు నాటి ప్రభుత్వం ముందు ఉంచాయి. వాటిని పరిశీలించిన అనంతరం నాడు సీ.ఆర్. డీ.ఏ 101/2017 అనే తీర్మానం ద్వారా ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ ప్రణాళికను ఖరారు చేసింది. ప్రజల నుంచి అభిప్రాయాలు సూచనలు తీసుకున్నాక, క్షేత్రస్థాయిలో సర్వేలు చేసిన తర్వాత 2018, ఫిబ్రవరి 12వ తేదీన తీర్మానం నెం 202/2018 ద్వారా ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ కు ఆమోదం తెలిపారు. ఇదంతా ఎవరికీ తెలియకుండా చంద్రబాబు,లోకేశ్‌లు ఏకపక్షంగా రహస్యంగా అమలు చేయలేదు. గెజిట్ నోటిఫికేషన్ ను పత్రికల ద్వారా ప్రజల ముందు ఉంచి ఇన్నర్ రింగ్‌రోడ్ నిర్మాణ ప్రతిపాదనను సీ.ఆర్.డీ.ఏ కమిటీ ఫైనల్ చేసింది. ప్రజల నుంచి వచ్చిన 1185 అభ్యంతరాలు.. సూచనలపై కూడా సీ.ఆర్.డీ.ఏ కమిటీ అధ్యయనం చేసి అన్నింటినీ నివృత్తి చేసింది. సీ.ఆర్.డీ.ఏ అనేది చట్ట ప్రకారం ఏర్పడిన స్వతంత్ర సంస్థ. అలా ఏర్పడిన సంస్థ కమిటీ మొత్తం నిబంధనల ప్రకారమే వ్యవహరించి, ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ ప్రతిపాదనను ఫైనల్ చేసింది. ఇక దీనిలో అక్రమాలు.. అవినీతికి స్థానం ఎక్కడుందని బొండా ఉమా ప్రశ్నించారు.

### ఆళ్ల ఫిర్యాదు చేశాకే వైసీపీ ప్రభుత్వానికి ఇన్నర్ రింగ్‌రోడ్‌లో అవినీతి కనిపించింది

ఇదంతా అయ్యాక వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022, ఏప్రిల్ 27వ తేదీన సీఐడీకి ఒక తప్పుడు ఫిర్యాదు చేశాడు. దాన్ని పట్టుకొని జగన్ సర్కార్ లేని, వేయని ఇన్నర్ రింగ్ రోడ్డులో అవినీతి..అక్రమాలని దుష్ప్రచారానికి తెర లేపింది. వైసీపీ ఎమ్మెల్యే ఫిర్యాదు స్వీకరించినప్పటి నుంచీ టీడీపీ నేతలు.. మాజీ మంత్రులు.. అందరి పేర్లు ఇన్నర్ రింగ్‌రోడ్ వ్యవహారంలోకి లాగుతూనే ఉన్నారు. చివరకు చంద్రబాబు, లోకేశ్ ల పేర్లు తీసుకొచ్చి... దానిలో వారిద్దరూ తప్పు చేశారు అని నీతిమాలిన ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ శైలిపై లోకేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కు దరఖాస్తు చేస్తే, దానికి సంబంధించి జరిగిన వాదనల్లో వైసీపీ ప్రభుత్వమే ఇన్నర్ రింగ్ రోడ్ కేసుతో లోకేశ్ కు సంబంధం లేదని... 41ఏ నోటీసులు ఇచ్చాకే ఆయన్ని విచారణకు పిలుస్తామని నాలుక మడతేసింది.

జగన్‌రెడ్డి, మంత్రులు, వైసీపీ నేతలు చెబుతున్న ఇన్నర్ రింగ్ రోడ్ ఎక్కడుంది? అసలు లేని, వేయని ఇన్నర్ రింగ్ రోడ్డులో చంద్రబాబు, లోకేశ్, నారాయణ మరికొందరు టీడీపీ నేతలు లబ్ధి పొందారని దుష్ప్రచారం చేయడం బురద జల్లడం కాదా? ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్‌లో మాజీ మంత్రి నారాయణకు సంబంధించిన భూమి ఒక్క అంగుళం కూడా లేదని ఆర్టీఐ సమాచారం ద్వారా తెలిసింది. జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు, వైసీపీ నేతలు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని పిచ్చికూతలు కూయడం.. న్యాయస్థానాలు ప్రశ్నించగానే తేలుకుట్టిన దొంగల్లా తప్పుకోవడం.



ఇదీ వీళ్ల వరస. ఇన్నర్ రింగ్‌రోడ్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు.. అన్నీ అవాస్తవాలేనని బొండా ఉమా స్పష్టం చేశారు.

**వైసీపీ చేస్తున్న నిరాధార ఆరోపణ:** రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్ ను నామినేషన్ల పద్ధతిపై సుర్బానా జురాంగ్ సంస్థకు చంద్రబాబు, నారాయణ అప్పగించారు. సదరు సంస్థలు ఇచ్చిన డిజైన్లకు కేంద్రప్రభుత్వ సంస్థ అనుమతి లేదు.

**వాస్తవం:** సింగపూర్‌తో సహా, అనేక దేశాల్లో మాస్టర్ ప్లాన్లు తయారుచేసిన అనుభవం ఉన్న సంస్థ కావడం.. టెండర్లలో రెండు సంస్థలే పాల్గొనడంతో నాటి టీడీపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ తయారీని సుర్బానా జురాంగ్.. స్టుప్ కన్సల్టెన్సీ సంస్థలకు అప్పగించింది. ఆ సంస్థలకు వందలకోట్లు దోచిపెట్టారనేది కూడా అబద్ధమే. మాస్టర్ ప్లాన్ తయారు చేసినందుకు అంతర్జాతీయ సంస్థలకు చెల్లించిన కనీస ఫీజు రూ.14.80 కోట్లు మాత్రమే. సంస్థ ఇచ్చిన డిజైన్లను ఫైనల్ చేసింది సీ.ఆర్. డీ.ఏ అధికారుల కమిటీ. దానితో చంద్రబాబుకి, టీడీపీ ప్రభుత్వానికి ఏమిటీ సంబంధం?

**ఆరోపణ:** స్టుప్ సంస్థ ఇచ్చిన మూడు ప్రతిపాదనల్లో చంద్రబాబు, నారాయణ వారికి అనుకూలంగా ఉండేలా ఒక ప్రతిపాదననే అమలుచేశారు.

**వాస్తవం:** ప్రతిపాదనల ఫైనల్లో నారాయణ, చంద్రబాబుల ప్రమేయం ఎంతమాత్రం లేదు. అదంతా 15మంది అధికారులతో కూడిన కమిటీ తీసుకున్న నిర్ణయం మాత్రమే. నిజంగా ప్రతిపాదన ఎంపిక తప్పయితే.. దాన్ని తొలుత ఆమోదించిన అధికారుల్ని ఎందుకు తప్పుపట్టరు? వారిని ఎందుకు ప్రశ్నించరు?

**ఆరోపణ:** హెరిటేజ్ సంస్థ భూముల విలువ పెంచేందుకు ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్ మెంట్‌ను మార్చారు.

**వాస్తవం:** హెరిటేజ్ సంస్థ మొత్తం విలువ రూ.2,700 కోట్లు. కేవలం ఆ సంస్థకు ఉన్న 9 ఎకరాల భూమి విలువ పెరిగితే ఆ సంస్థ ఆస్తులు అమాంతం పెరుగుతాయా? ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్ లో హెరిటేజ్ సంస్థ భూమి 2.17 ఎకరాలు పోయింది. దానికి ఈ ప్రభుత్వం.. ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు?

**ఆరోపణ:** లింగమనేని సంస్థ భూముల విలువ పెరిగేలా, మాస్టర్ ప్లాన్‌ను, ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్ మెంట్ ను మార్చారు.

**వాస్తవం:** 1980 నుంచి తమకు ఉన్న 350 ఎకరాలకు పైగా భూమిలో కొంత భూమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రతిపాదన వల్ల పోతోందని, తమకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించాలని లింగమనేని సంస్థ న్యాయస్థానంలో కేసు వేసింది. సదరు సంస్థకు లబ్ధికలిగితే కోర్టుకు ఎందుకు వెళుతుంది?

**ఆరోపణ:** రామకృష్ణ హౌసింగ్ సంస్థ కోసం ఇన్నర్ రింగ్ అలైన్ మెంట్‌ను మాజీ మంత్రి నారాయణ మార్పించారు.

**వాస్తవం:** రామకృష్ణ హౌసింగ్ సంస్థ బ్యాంక్ ఖాతాలను ఏపీ సీఐడీ గతంలో స్తంభింపచేసింది. విచారణలో భాగంగా సీఐడీ సదరు సంస్థను ప్రశ్నించినప్పుడు ఇన్నర్ రింగ్ రోడ్ కు తమ భూములకు ఎలాంటి సంబంధం లేదని ఆ సంస్థ స్పష్టం చేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డుకి 5.07 కిలోమీటర్ల దూరంలో తమ సంస్థ భూములున్నాయని చెప్పింది. తమ సంస్థ బ్యాంక్ ఖాతాలను సీఐడీ అన్యాయంగా సీజ్ చేసిందని వాదించడంతో ఆ సంస్థ ఖాతాలను హైకోర్టు విడుదల చేయించింది.

**ఆరోపణ:** రామకృష్ణ హౌసింగ్ సంస్థ నిర్మాణాలకు నిబంధనలకు విరుద్ధంగా చంద్రబాబు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

**వాస్తవం:** 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే, 2013 లోనే రామకృష్ణ హౌసింగ్ సంస్థ తమ నిర్మాణాలకు నాటి ప్రభుత్వం నుంచి అనుమతులు పొందింది. సంబంధంలేని అనుమతుల్ని కావాలనే జగన్ సర్కార్ టీడీపీకి, చంద్రబాబుకి అంటగట్టే ప్రయత్నం చేస్తోంది.

**ఆరోపణ:** నాడు మున్సిపల్‌శాఖ మంత్రిగా ఉన్న నారాయణ తన భూములు.. తన కాలేజీ భవనాల విలువ పెంచుకోవడానికి ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్ మెంట్ మార్పించారు.

**వాస్తవం:** వైసీపీ ప్రభుత్వం చెబుతున్న కాలేజీ భవనాలు నారాయణకు చెందిన సొంత భవనాలు కావు. శివానీ క్యాంపస్ అనేది అద్దె భవనంలోనే నడుస్తోంది. పోరంకిలోని సర్వే నెం 488లో నారాయణకు ఉన్న భూమి రింగ్ రోడ్ అలైన్ మెంట్ లో పోతోందని.. కాబట్టి దానిలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వమని వైసీపీ ప్రభుత్వంలోనే సీ.ఆర్.డీ.ఏ 2022లో ఆర్టీఐ ప్రశ్నకు సమాధానంగా వివరాలు వెల్లడించింది. నారాయణ భూమే పోయేటప్పుడు.. ఆయనకు లబ్ధి ఎలా కలిగిందో వైసీపీ ప్రభుత్వం.. ముఖ్యమంత్రి చెప్పాలి.

ఇలా అన్నీ అసత్యాలు.. అవాస్తవాలతో జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం కావాలనే దుష్ప్రచారం చేస్తోంది. ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వ్యవహారాలన్నింటినీ పూర్తి ఆధారాలతో తెలియచేస్తూ నేడు మా పార్టీ ఒకపుస్తకాన్ని విడుదల చేసింది. ఆ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలి. తప్పుడు కేసులతో చంద్రబాబుని జైలుకు పంపి, ఆయన కూడా జైలుకెళ్లాడనే దుష్ప్రచారం చేయడానికే జగన్ రెడ్డి..అతని ప్రభుత్వం తప్పుడు కేసుల్ని తెరపైకి తెస్తోంది. న్యాయస్థానాల్లోనే జగన్ రెడ్డి ఆటకట్టించి, ప్రజల ముందు అతన్ని దోషిగా నిలబెడతామని బొండా ఉమా స్పష్టం చేశారు.

---

చంద్రబాబుకు వ్యతిరేకంగా ఇప్పటి వరకు

## ఒక్క ఆధారాన్నీ చూపలేకపోయారు: కనకమేడల

రాజమహేంద్రవరం: స్కిల్ కేసులో కొండను తవ్వి ఎలుకను పట్టారని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఎద్దేవా చేశారు. జగన్ జేబుసంస్థ సీఐడీ కేసు పెట్టి ఆధారాలు చూపించలేకపోతోందన్నారు. శనివారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఆయన ములాఖత్‌లో చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా కనకమేడల మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబును చూస్తే ప్రభుత్వం వణికిపోతోందన్నారు. ప్రజలను పక్కదారి పట్టించే విధంగా ప్రభుత్వం కాకమ్మ కథలు చెపుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గతంలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రూ. 43 వేల కోట్లు దోచుకున్నారని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ఆరోపించారు. జైల్లో చంద్రబాబు చాలా ధైర్యంగా ఉన్నారు. తన కేసుల్లో ఈ రోజుకి కూడా స్టే లు తెచ్చుకుంటూ జగన్మోహన్‌రెడ్డి కాలయాపన చేస్తున్నారు. అలాంటి వ్యక్తి చంద్రబాబు నిజాయితీ గురించి మాట్లాడుతున్నారు. చంద్రబాబుపై చేసిన ఆరోపణలు ఇప్పటివరకు ఒక ఆధారాన్ని కూడా చూపలేకపోయారు. చంద్రబాబుకి ఏ రూపంలో ఎవరి ద్వారా నిధులు ముట్టాయో స్పష్టం చేయాలి. మా పార్టీ ఆడిటర్ల ద్వారా ప్రతి సంవత్సరం లెక్కలు బహిర్గతం చేస్తాం అని కనకమేడల రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.



కాంతితో క్రాంతి కార్యక్రమానికి దర్శకుడు బోయపాటి శ్రీను సంఘీభావం. హైదరాబాద్ లో తన బృందంతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబుకు మద్దతు తెలిపిన బోయపాటి శ్రీను.

చైతన్యరథం

## జగన్‌రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు..

# ఎడారిగా మారనున్న రాయలసీమ, సాగర్ కుడి కాలువ ఆయకట్టు

- కృష్ణా డెల్టాకు తప్పని తిప్పలు
- ఆనాడు తండ్రి మిగులు జలాల ధారదత్తం
- ఈనాడు తనయుడు నికర జలాలకు టెండర్
- అప్పర్ భద్రతో తుంగభద్ర హక్కులు ధారాదత్తం



అమరావతి, చైతన్యరథం: సిఎం జగన్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా కృష్ణా జలాల సమస్య తలెత్తింది. తెలుగు రాష్ట్రాలకు కేటాయించిన కృష్ణా జలాలను పున:పంపిణీ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను గతంలోనే రెండు తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు చేసిన బ్రజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కే అప్ప గించింది. గతంలో బచావత్ ట్రిబ్యునల్.. కృష్ణా జలా ల్లో వాటాదారులైన కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసీల నీటిని కేటాయించింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కూడా ఇదేవిధంగా కేటా యింపులు చేసింది. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ పంపకం మేరకు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2015 జూన్ 18,19 తేదీల్లో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో ఏపీకి 511 టిఎంసీలు, తెలంగాణ కు 219 టిఎంసీలు నీటి కేటాయింపులకు ఇరు రాష్ట్రాల అధికారులు అంగీకరించారు. కానీ జగన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన తర్వాత తెలంగాణా ముఖ్య మంత్రి కేసీఆర్ కృష్ణా జలాలపై వివాదం చేయడం మొదలు పెట్టారు. ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 811 టిఎం సీల నీటిలో చెరి సగం పంచాలని కొత్తగా డిమాండ్ చేయడం ప్రారంభించారు. అలాగే వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు అధికంగా వచ్చే మిగులు జలాల్లో నూ వాటా కోరారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు కు వ్యతిరేకంగా తెలంగాణా చేస్తున్న వాదనలను ఏపీ సిఎం జగన్‌రెడ్డి ఎప్పుడూ గట్టిగా ఖండించలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాదనను సమర్ధ వంతంగా వినిపించింది లేదు. తెలంగాణా సిఎం కేసిఆర్ డిమాండ్లను పట్టించు కోవద్దని, ఆంధ్ర రాష్ట్ర సాగునీటి ప్రయోజనాలను దెబ్బకొట్టవద్దని ఒక్కరోజుకూడా కేం ద్రాన్ని నిలదీసింది లేదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరి స్తున్న జగన్ తీరు రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగే పరిస్థితులను సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పున:పంపిణీ చేయాలని నిర్ణయించింది. దీంతో తెలంగాణా ముఖ్యమంత్రి కేసి ఆర్ డిమాండ్‌కు బలం చేకూరినట్లయింది. కొత్తగా మళ్లీ ట్రిబ్యునల్ వేసి జలాలను పంపిణీచేయడం అంటే ఆంధ్రప్రదేశ్ ప్రయో జనాలకు విఘాతం కల్గించడమే. ఇప్పటికే కేటాయిం చిన జలాలకు చట్టబద్దత తీసుకురావడంలో సిఎం జగన్‌రెడ్డి విఫలమయ్యారు. మళ్లీ పంపిణీకి అస్కారమి వ్వకుండా, తెలంగాణా ముఖ్య మంత్రి డిమాండ్లకు కేంద్రం సానుకూలంగా స్పందించ కుండా కేంద్ర ప్రభు త్వంపై కనీస ఒత్తిడి కూడా తీసుకు రాలేకపోయారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సార ధ్యంలో 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కృష్ణా జలాలను చెరి సగం పంచుకోవాలంటూ కేసిఆర్ చేసిన వాదనను ఆనాడే సిఎం జగన్ గట్టిగా వ్యతి రేకించి ఉంటే పరిస్థితి ఇంతదాకా వచ్చేది కాదు. తన అవినీతి కేసుల నుండి బయటపడేందుకు, తెలంగాణ లో ఉన్న తన ఆస్తులను కాపాడుకునేందుకు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. జగన్‌రెడ్డి మాత్రం తేలు కుట్టిన దొంగలా మిన్నకుండిపోయారు. కేంద్ర ప్రభు త్వం నిర్ణయం తీసుకున్న తర్వాత, అన్ని వర్గాల నుండి వ్యతిరేకత వచ్చిన తర్వాత ఏదో కంటితుడుపు చర్యలా గా ప్రధానికి, హెూంశాఖా మంత్రికి జగన్‌రెడ్డి లేఖలు రాశారు. కానీ వాటిని పట్టించుకొని కేంద్ర ప్రభుత్వం జలాల పున:పంపిణీకి బ్రజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు బాధ్యతలు అప్పగిస్తూ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. కాగా అప్పర్ భద్ర ప్రాజెక్ట్ విషయంలో జగన్‌రెడ్డి మౌన మే వహించారు. అప్పర భద్ర ప్రాజెక్ట్ కేంద్ర బడ్జెట్‌లో 5,300 కోట్ల రూపాయలు కేటాయించడం రాయల సీమ సాగునీటి వనరులకు ప్రమాదంగా మారింది. తుంగభద్ర ప్రాజెక్ట్‌కు ఎగువన నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కారణంగా రాయలసీమకు సాగు,తాగునీటికి కష్టాలు రానున్నాయి.

### 105 టిఎంసీల నికర జలాలకు టెండర్

కృష్ణా నది జలాలతో శ్రీశైలం ప్రాజెక్ట్ కింద రాయ లసీమ ప్రాంతానికి, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ద్వారా సాగర్ కుడికాలువ, కృష్ణా డెల్టాకు సాగునీరు అందు తోంది. ఏపీకి కేటాయించిన 512 టిఎంసిల్లో సాగర్ కుడి కాలువకు 132 టిఎంసీలు, కృష్ణా డెల్టాకు 181 టిఎంసీలు నీటిని వాడుతున్నారు. వర్షా భావ పరిస్థితు ల్లో కృష్ణా నదిలో ప్రవాహం లేకుంటే డెల్టా ఆయ కట్టును స్థిరీకరించేందుకు గత టీడిపి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన 2015లో పట్టిసీమ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నది నుండి ఏడా దికి 80టిఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నారు. ఇక్కడ అవసరాలు తీరుతుండడంతో కృష్ణా జలాల్లో మిగిలిన నీటిని రాయలసీమకు వాడుతున్నారు. పట్టి సీమ ప్రాజెక్ట్ వచ్చిన నాటి నుండి రాయలసీమకు నీటి వసతి పెరిగింది. పెద్ద ఎత్తున వరితోపాటు ఉద్యానవన పంటలు కూడా సాగు చేస్తున్నారు. దీంతో అక్కడి రైతుల ఆదాయాలు పెరిగాయి. అయితే కృష్ణా జలాలను తిరిగి పంపిణీ చేస్తే, కేసిఆర్ డిమాండ్‌కు తొలగ్గితే ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నికర జలాల్లో కొంత వాటాను వదులుకోవాల్సి ఉంటుంది. మొత్తంగా ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 811 టిఎంసీల్లో చెరి సగం పంచాలని కేసిఆర్ డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకానికి కొత్త టిబ్యునల్ వేయాలని కోరారు. ఇప్పటి వరకు ఏపీకి 66 శాతం, తెలంగాణాకు 34 శాతం వరకు నీటిని కేటాయించారు. బ్రజేష్‌కుమార్ ట్రిబ్యు నలే ఈ కేటాయింపులు చేసింది. మధ్యలో తెలంగాణా డిమాండ్ చేసినప్పటికీ తిరిగి కేటాయింపులు సాధ్యం కాదని తెలిపింది. కానీ కేసిఆర్ డిమాండ్‌కు ఆమోదం లభించింది. నీటి కేటాయింపులపై పున: పరిశీలన చేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయించింది. పున:పంపిణీ లో ఒక వేళ కేసిఆర్ డిమాండ్‌కు ఆమోదం లభిస్తే ఏపీ ఇప్పటి దాకా వాడుకుంటున్న దాదాపు 105 టిఎంసీ లను కోల్పోయే ప్రమాదముంది.

### మిగులు జలాల్లోనూ వాటాకు తెలంగాణా డిమాండ్

నదీ పరివాహక ప్రాంతంలో లోతట్టులో ఉండే రాష్ట్రానికి మిగులు జలాలను వాడుకునే హక్కు ఉం టుంది. అంటే వరద ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు సగ టున వచ్చే నీటి ప్రవాహం కన్నా అదనపు నీటి ప్రవా హం వస్తుంది. దీని వల్ల లోతట్టు రాష్ట్రాలు ముంపుకు గురయ్యే అవకాశముంటుంది. కృష్ణా జలాల వరకు లోతట్టు రాష్ట్రం మన ఏపీనే. కాబట్టి మిగులు జలాలను వాడుకునే హక్కు ఏపీకే ఉండాలి. కానీ కేసిఆర్ వీటి ల్లోనూ వాటా అడుగుతున్నారు. ఈ నీటిని తరలించు కుని వెళ్లేందుకు పెద్ద ఎత్తున పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదా పు 12లక్షల ఎకరాలకు సాగునీటిని ఇవ్వబోతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే మన ఏపీ రాష్ట్ర ప్రయోజనాలకు పెద్ద నష్టం వాటిల్లుతుంది. కానీ ఈ ప్రాజెక్ట్‌పైన కూడా సిఎం జగన్‌రెడ్డి కిక్కురమనడం లేదు. అలాగే మిగులు జలాలపై ఆధారపడే రాయలసీమలో గాలేరు నగరి, హంద్రీ నీవా, ప్రకాశం జిల్లాకు సంజీవిని అయిన వెలిగొండ ప్రాజెక్టలను నిర్మించుకుంటున్నాం. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టలకు నిధులను కేటాయించి పనులు వేగంగా జరిగేలా చూశారు. కానీ జగన్ రెడ్డి ఈ ప్రాజెక్టలను మూలనపడేశారు. నిధులే కేటాయించలేదు. దీనికి తోడు ఈ ప్రాజెక్టలు తరలించే నీటిని కోల్పోయేలా జగన్‌రెడ్డి నిర్లక్ష్యం వహిస్తున్నారు.

### ఎడారిగా మారనున్న రాయలసీమ

శ్రీశైలం ప్రాజెక్ట్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ ద్వారా రాయలసీమకు నీరు అందుతుంది. రాయలసీమలో మొత్తం 90 లక్షల ఎకరాల భూమి ఉండగా దాదాపు 20 లక్షల ఎకరాలకు ప్రస్తుతం సాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. శ్రీశైలం ప్రాజెక్ట్ నుండి రాయలసీమకు ప్రతి ఏడాది 200 టిఎంసీల పైగా నీరు వెళుతోంది. ఇందులో నికర జలాలతోపాటు మిగులు జలాలు కూడా ఉన్నాయి. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నిధులివ్వని జగన్ రెడ్డి కొత్తగా ఆడాంబరంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం అని ప్రకటించారు. దీనిపై ఎన్జీటీలో స్టే వచ్చింది. ఆ స్టేను ఎత్తి వేయించడంలో ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. ఒక వేళ కృష్ణా జలాల పున:పంపిణీ జరిగితే మొదటిగా నష్టపోయేది రాయలసీమ ప్రాంతమే. రాయలసీమ ప్రాంతం కన్నా ముందుగానే కృష్ణా డెల్టా, సాగర్ కుడి కాలువ నిర్మాణం జరిగి అక్కడ ఆయకట్టు ప్రాంతం ఏర్పడి ఉండడంతో ఉన్న నీటిని ఆ ప్రాంతానికి ముందుగా కేటాయిస్తారు. దీంతో ఇప్పటి వరకు ఉన్న నీళ్లలో కోత పడితే రాయలసీమ రైతులు దారుణంగా నష్టపోతారు. కొత్తగా ప్రాజెక్టులు పూర్తయి అదనపు నీటి వసతి వచ్చే పరిస్థితి లేకపోగా ఉన్న సాగు భూములే బీడు భూములుగా మారే అవకాశముంది. అసలే అభివృద్ధిలో వెనుకబడిన రాయలసీమ జగన్ రెడ్డి నిర్లక్ష్యం ఫలితమా అని ఎడారిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కృష్ణా జలాల వివాదంపై ట్వీట్ చేస్తూ జగన్ రెడ్డి రాయలసీమ బిడ్డ కాదు.. ఆ ప్రాంతానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని వ్యాఖ్యానించారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి జరగాలంటే ముందుగా వ్యవసాయ రంగంలో మిగులు అవసరం. అటువంటి స్థితి దిశగా రాయలసీమలోని కొన్ని ప్రాంతాలు గత టిడిపి ప్రభుత్వాలు చేసిన కృషి కారణంగా ముందడుగు వేస్తున్నాయి. కానీ జగన్ రెడ్డి వచ్చిన నాటి నుండి వ్యవసాయ, సాగునీటి రంగాలపై నిర్లక్ష్యంతో రాయలసీమ రాళ్ల సీమగా మారుతోంది. ఇప్పుడు కృష్ణా జలాల విషయంలో నిర్లక్ష్యం ఖరీదుగా రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం పొంచి ఉంది.

### సాగర్ కుడి కాల్వకూ తప్పని తిప్పలు

ఒక్క రాయలసీమకు మాత్రమే కాదు అటు సాగర్ కుడి కాల్వకూ, కృష్ణా డెల్టాకు కూడా ప్రమాదం పొంచి ఉంది. సాగర్ కుడి కాల్వ కింద 11 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు ఈ కాల్వ ప్రవహించే గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో రెండు పంటలు పండిస్తున్నారు. ముఖ్యంగా గతంలో కరువు సీమలుగా ఉన్న పల్నాడు, ప్రకాశంలో ని కొన్ని ప్రాంతాలు సాగర్ కుడి కాల్వ ద్వారా ప్రయోజ నం పొందుతున్నాయి. అయితే కృష్ణా జలాలను పున: పంపిణీ చేసినా, తెలంగాణా ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌తోపాటు కృష్ణానదిపై కట్టాలనుకుం టున్న మరో ఐదు ప్రాజెక్ట్‌లకు అనుమతి లభించినా సాగర్ కుడి కాల్వకు కూడా తిప్పలు తప్పవు. రెండో పంట సంగతి దేవుడెరుగు మొదటి పంటకే నీళ్లు అంద ని స్థితి ఉంటుంది. ముఖ్యంగా ఆయకట్టు చివరి భూములుగా ఉన్న ప్రకాశం జిల్లా రైతులు ఇంకా ఎక్కువగా నష్టపోతారు. వరి,శనగ లాంటి అహార పంటలతోపాటు మిరప, పత్తి, పసుపు, పొగాకు లాంటి వాణిజ్య పంటలు అధికంగా పండే ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు విలయతాండం చేసే పరిస్థితి దాపు రిస్తుంది. ఇక కృష్ణా డెల్టాకు కూడా నీటి సరఫరా కష్ట మౌతుంది. ఇప్పుడు పట్టిసీమ, భవిష్యత్తులో పోలవరం వచ్చినప్పటికీ గోదావరి నదిలో ప్రవాహం తగ్గితే కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు కల్పతరువుగా ఉన్న కృష్ణా డెల్టాలను ఆదుకోవాల్సింది కృష్ణా జలాలే. జగన్‌రెడ్డి నిర్లక్ష్యం కారణంగా మనకు దక్కాల్సిన నీరు తెలంగా ణాకు వెళ్లిపోతే నిత్యం పచ్చతోరణంలా కనిపించే కృష్ణా డెల్టాలోనూ క్షామపరిస్థితులు నెలకొనే ప్రమాదముంది.

### బాధ్యత లేని సాగునీటి శాఖా మంత్రి

సాగునీటి శాఖా మంత్రి సంబరాల రాంబాబు (కామబాబు) ఆయనశాఖ వివరాలు తప్ప అన్ని మాట్లా డతారు. కృష్ణా జలాలపై తెలంగాణ సిఎంతోపాటు ఆశాఖ మంత్రి, అధికారులు వారి వాదనలు ముందుకు తీసుకెళ్తున్నా ఒక్కసారి కూడా ఖండించని అంబటి రాంబాబు అంతా కృష్ణార్పణం అయిన తర్వాత ఇప్పుడే మత్తు వదిలిన అంబోతులా మీడియా ముందుకు వచ్చా డు. కృష్ణా జలాల నిర్లక్ష్యంపై విలేకర్లు అడిగిన ప్రశ్నల కు సమాధానం చెప్పలేక మీడియాపైన, ప్రతిపక్ష నేతల పైన నోరేసుకొని పడ్డారు. తామోదో అంత సవ్యంగా చేస్తున్నట్లు మీడియా, ప్రతిపక్షాలే తమను తప్పు పడుతు న్నానట్లుగా మాట్లాడారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై మాత్రం మాట పెగలలేదు.



ఆంధ్ర రాష్ట్రం అందకారంలో ఉంది.. చంద్రుడు రావాలి వెలుగు తేవాలి.

దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు

పున్నమి చంద్రుడు జైలు నుంచి బయటికి రావాలి..

# ఈ రాష్ట్రంలో వెలుగులు నింపాలి

## కాంతితో క్రాంతి కార్యక్రమానికి అద్భుత స్పందన

## సంఘీభావం తెలిసిన అందరికీ ధన్యవాదాలు: అచ్చెన్నాయుడు

అమరావతి: పున్నమి చంద్రుడు జైలు నుంచి బయటికి రావాలి. మళ్లీ ఈ రాష్ట్రంలో వెలుగులు నింపాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. పార్టీ పిలుపు మేరకు శనివారం రాత్రి నిర్వహించిన కాంతితో క్రాంతి కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వచ్చిన సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 45 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడు.. అలాంటి ఆయనకు అవినీతి మరకలు అంటించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 45 సంవత్సరాల పాటు రాజకీయాలను నడిపిన పున్నమి చంద్రుడు చంద్రబాబు నాయుడు. అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టారు. సంబంధం లేని కేసులో ఇరికించారు. కనీస ఆధారాలు లేని కేసులో పిచ్చి జగన్ అరెస్ట్ చేయించారు. రాజమండ్రి కారాగారంలో పెట్టించారు. నేటికి 29 రోజులు అయింది. పున్నమి చంద్రుడు జైలు నుంచి బయటికి రావాలి. మళ్లీ ఈ రాష్ట్రంలో వెలుగులు నింపాలి. ఈ ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఒక వినూత్నమైన కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. రాష్ట్రం, దేశంలోనే కాక ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం సాయంత్రం 7.00 గంటల నుండి 7.05 నిమిషాల వరకు ప్రతి ఇంటిలో లైట్లను ఆర్పేసి బయటికి వచ్చి క్యాండిల్స్ రూపంలో గాని, సెల్ ఫోన్ లోని లైటింగ్ రూపంలో గాని, రోడ్డుమీద వెహికల్స్ ను నిలబెట్టి ఫ్లాష్ ల రూపంలో గాని నిరసన తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. దీనికి న భూతో న భవిష్యత్ అనే విధంగా స్పందన వచ్చింది. ఇటీవల నిర్వహించిన రెండు కార్యక్రమాలకు మించి ప్రస్తుతం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన వారందరికీ తెలుగుదేశం పార్టీ తరఫున ధన్యవాదాలు, నమస్కారాలు తెలియజేసుకుంటున్నాం. ఎవరినైనా అరెస్టు చేసే ముందు ఏదో ఒక అవినీతి ఆధారం ఉండాలి. ఆధారాలు లేకపోయినా కనీసం వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా చంద్రబాబును అరెస్టు చేశారు. ఎందుకు అరెస్టు చేశారు? అని ప్రశ్నిస్తే అరెస్టు చేశాక మేము సాక్ష్యాధారాలు రాబడతామని చెప్పారు. ఊరూరా తిరిగి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. ఊరు, వాడ వెళ్లి వైసీపీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టారు. చంద్రబాబును అరెస్టు చేసి 29 రోజులైంది ఏం సాధించారు. ఎక్కడైనా, ఏమైనా ఆధారాలు సంపాదించగలిగారా? ఎవరినైనా అరెస్టు చేస్తే వారు చేసిన అవినీతి బయట పడుతుంది. కాని



చంద్రబాబును అరెస్టు చేస్తే ఆయన చేసిన సంక్షేమం బయట పడుతోంది. చంద్రబాబు ప్రవేశపెట్టిన విజన్ వల్ల యువత ఉద్యోగాలు పొందారు. విదేశాలకు వెళ్లారు. వారందరి కుటుంబ సభ్యులు నేడు బయటికి వచ్చి చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని 29 రోజులుగా భారతదేశంలోనే కాక, విదేశాల్లో సైతం చర్చించుకుంటున్నారు. అదీ చంద్రబాబు గొప్పతనం. తప్పు చేయని వ్యక్తి. కనీసం ఒక్క రూపాయి కూడా అవినీతి చేయలేదు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం మంచిది కాదు. న్యాయం మా పక్షా న ఉంటుంది. న్యాయం కొంత ఆలస్యమైనా న్యాయం మా పక్షాన ఉంటుంది. త్వరలోనే చంద్రబాబు ఈ చీకట్లను జయించి మళ్లీ వెలుతురులోకి వచ్చి రాష్ట్రాన్ని మళ్ళీ వెలుతురులోకి తీసుకొస్తారని నమ్ముతున్నాం. ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విజయవంతం చేస్తూ వస్తున్నారు. చంద్రబాబును అరెస్టు చేయడం ఆషామాషీ కాదు. ఇలాంటి సంఘటనలు చరిత్రలో రెండే సార్లు జరిగాయి. ఒకటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావును పదవి నుంచి తప్పించినప్పుడు, మళ్లీ అక్రమంగా చంద్రబాబును అక్రమంగా కేసు పెట్టి జైల్లో పెట్టినప్పుడు. రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా సంఘీభావం తెలుపుతున్నారు. విచిత్రమేమిటంటే వైసీపీకి ప్రాణం పోసిన వ్యక్తులు, ఆ పార్టీకి ఓట్లు వేసిన వ్యక్తులు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ వైపు వస్తున్నారు. ఇది తప్పుడు విధానమని చెబుతున్నారు. వైసీపీకి ఓట్లు వేసినవారు లెంపలేసుకొని మా పార్టీకి సంఘీభావం, మద్దతు తెలుపుతున్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నారు. ఈ విషయాలన్నింటిని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున తన తరఫున, అధినేత చంద్రబాబు తరఫున, పార్టీ తరఫున, లోకేష్ బాబు తరఫున అచ్చెన్నాయుడు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

# జగనన్న సురక్ష.. ప్రజలకు శిక్ష!

## మాజీ మంత్రి పీతల సుజాత విమర్శ



- నిత్యం అవినీతిలో కుళ్లిపోతూ, రాజకీయ కక్షతో రగిలిపోతున్న ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ వారికే ఈ పథకం అవసరం
- నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతున్న జగన్‌రెడ్డి.. తమ ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తాడంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- మద్యం అమ్మకాలతో రూ.94వేల కోట్లు దోచేయడం.. ఆరోగ్యశ్రీ బిల్లులు వందల కోట్లు బకాయి పెట్టడం వాస్తవం కాదా?
- పైపై మెరుగులు ఎన్ని దిద్దినా ప్రజారోగ్యం గాలిలో దీపమే అవుతుందనే వాస్తవాన్ని గ్రహించాలి

అమరావతి: ప్రజా రక్షణలో కీలకమైన వైద్యరంగాన్ని నాలుగేళ్లలో భ్రష్టుపట్టించిన జగన్‌రెడ్డి, ఎన్నికలు దగ్గరపడుతుండటంతో 'జగనన్న సురక్ష' పేరుతో ప్రజల్ని శిక్షించే కార్యక్రమాన్ని తీసుకొచ్చాడని, సురక్ష కార్యక్రమంలో విధులు నిర్వర్తించే సిబ్బంది.. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికే న్యాయం చేయలేని జగన్‌రెడ్డి.. సాధారణ ప్రజల్నేం రక్షిస్తాడని టీడీపీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి పీతల సుజాత నిలదీశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమానికి వచ్చి కృపమ్మ అనే ఆశా కార్యకర్త మృతి చెందడంపై ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఎవరూ స్పందించలేదని తప్పుబట్టారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న వారినే రక్షించలేని ముఖ్యమంత్రి, సాధారణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాడ నుకోవడం అత్యాశే అవుతుంది. ఒక పక్క తన నియంత్రత్వ దుర్మార్గపు పాలనతో ప్రజలకు ప్రశాంతత లేకుండా చేసి, వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ, ఆందోళనకు గురయ్యేట్టు చేసి, అనారోగ్యం పాలు చేస్తున్న ముఖ్యమంత్రి, మరోపక్క రక్ష.. సురక్ష అంటూ దొంగ పథకాలు ప్రకటిస్తున్నాడు. జగన్‌రెడ్డి చెబుతున్న జగనన్న సురక్ష పథకం ప్రజల కంటే కూడా... నిత్యం అవినీతిలో కుళ్లిపోతూ.. రాజకీయ కక్షతో రగిలిపోతున్న ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ నేతలకే బాగా అవసరం. ఈ పథకం కింద ముందు వారే పరీక్షలు చేయించుకొని..మందులు వాడి...తర్వాత ఫలితాల గురించి ప్రజలకు చెబితే బాగుంటుందని సుజాత ఎద్దేవా చేశారు.

### రూ. 1000 దాటితే ఆరోగ్యశ్రీ.. ఎక్కడ అమలవుతుందో ముఖ్యమంత్రి చెప్పాలి

కల్తీ మద్యం అధిక ధరకు అమ్ముతూ మహిళల తాళిబొట్లు తెంచుతూ, పేదప్రజల ప్రాణాలతో జగన్ సర్కార్ చెలగాటమాడుతోంది. మరోపక్క ప్రజలకు వచ్చే రోగాలు.. దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకోసం ప్రభుత్వాసుపత్రులకు వెళితే, అక్కడ ఎలాంటి సౌకర్యాలు ఉండటంలేదు. జగన్ రెడ్డి ఆర్భాటంగా చెబుతున్న రూ.1000 దాటిన అన్నిరకాల వైద్యసేవలకు ఆరోగ్యశ్రీ అనేది ఎక్కడ అమలవుతోంది? ఆరోగ్యశ్రీ పేరెత్త గానే ప్రైవేట్ ఆసుపత్రులు రోగుల్ని బయటనుంచే వెనక్కి పంపుతున్నది నిజం కాదా? తమకు వచ్చే జబ్బులు.. వ్యాధులకు చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రులకు వెళ్లే సామాన్య, పేద ప్రజలకు అక్కడ ఛీత్కారాలు, శిరోభారాలే మిగులు తున్నాయి. మరోపక్క ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేక... వైద్యచికిత్సల కోసం తాహతుకు మించి అప్పులు చేయలేక, పేదప్రజలు తమ పేదరికానికి ప్రాణాలనే పణంగా పెట్టే దుస్థితికి వచ్చారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులేమో మెరుగైన వైద్య సేవల కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్తుంటే, జగన్ రెడ్డిని నమ్మిన ప్రజలేమో సరైన వైద్యసేవలు అందక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ దుస్థితికి జగన్ రెడ్డి.. అతని చేతగాని తనం.. అసమర్థత కారణం కాదా అని సుజాత ప్రశ్నించారు.

### కల్తీ మద్యాన్ని ఏరులై పారిస్తూ పేదల జీవితాలు బలితీసుకుంటున్నాడు

రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం అమ్మకాలకు.. పేద, సామన్య ప్రజల ఆరోగ్యానికి గట్టి సంబంధం ఉంది. జే బ్రాండ్ కల్తీ మద్యం వల్లే రాష్ట్రంలో ఎక్కువగా ఆరోగ్యసమస్య లు తలెత్తుతున్నాయన్నది నిజం. డబ్బు సంపాదనే ధ్యేయంగా వైసీపీ నేతలు విచ్చల విడిగా అమ్ముతున్న జే బ్రాండ్ మద్యంలో హానికారక రసాయనాలు...విషపదార్థాలు ఉన్నాయని అనేక పరిశోధనల్లో తేలింది. చెన్నైకి చెందిన ఎస్.జీ.ఎస్ అనే లేబొరేటరీ నివేదిక ఇందుకు నిదర్శనం. హానికారక మద్యం వల్ల, అది సేవించే వారి కళ్లు, మెదడు, ఊపిరి తిత్తులు, కాలేయం, గుండె వంటి ప్రధాన అవయవాలు దెబ్బతింటున్నాయని అనేక పరీక్షల్లో తేలింది. నాలుగున్నరేళ్లలోనే జగన్ రెడ్డి ప్రజల ప్రాణాలు పెట్టుబడిగా పెట్టి కేవలం మద్యం ద్వారానే రూ.94వేల కోట్లు దోచేశాడు. ప్రభుత్వం అమ్మే కల్తీ మద్యం వల్ల, అదే విధంగా కల్తీ సారా అమ్మకాల వల్ల సంభవిస్తున్న మరణాలపై ఏనాడూ ముఖ్యమంత్రి స్పందించలేదు. జంగారెడ్డి గూడెంలో కల్తీ సారాకు 26 మంది అమాయకులు చనిపోవడం.. ఏలూరు, గుంటూరులో సంభవించిన మరణాలకు కారణం జగన్‌రెడ్డి తన పార్టీ వారితో అమ్మిస్తున్న జే బ్రాండ్ మద్యం కాదా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మద్యాన్ని సేవించడం వల్ల మానవ సంబంధాలు నిర్వీర్యమవుతున్నాయని నీతివాక్యాలు చెప్పిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక కల్తీ మద్యాన్ని ఏరులై పారిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయం తాకట్టుపెట్టి.. అంటే మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి మరీ జగన్‌రెడ్డి రూ.39 వేల కోట్ల అప్పులు తెచ్చాడు. అదీ జగన్‌రెడ్డి అమలు చేసిన మద్యపాన నిషేధం. తమ కుటుంబ పెద్దల్ని కోల్పోయిన మహిళల ఏడుపులు, వారి బిడ్డల ఏడుపులు వింటూ జగన్ రెడ్డి ఆనందిస్తున్నాడు. మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయంపై అప్పులు తేవడమే కాకుండా.. మరలా మరో ఏడాది మద్యం దుకాణాల లీజుని పెంచడం ద్వారా జగన్ రెడ్డి, మరిన్ని తాళిబొట్లు తెంచాలి.. మహిళలు ఇంకా కుళ్లికుళ్లి ఏడవాలి అని ఆలోచిస్తున్నాడని తేలిపోయింది. ఇలాంటి ముఖ్యమంత్రి ప్రజల్ని ఇంకా నమ్మించడానికి జగనన్న సురక్ష అంటూ దొంగనాటకాలు ఆడుతున్నాడు. రాష్ట్రంలో ఎటుచూసినా కల్తీసారాయి.. నకిలీమద్యం.. గంజాయి.. మాదకద్రవ్యాలే. ఇలాంటి పరిస్థితులు సృష్టించి అటు యువత భవిష్యత్.. ఇటు మహిళల జీవితాలు రోడ్డున పడేసిన ఈ ముఖ్యమంత్రి సురక్ష పేరుతో అందరినీ ఉద్ధరిస్తానని చెప్పడం మరో కట్టుకథ కాదా? ప్రజలందరూ జగనన్న సురక్ష పథకం ముమ్మాటికీ తమను భక్షించే పథకమే అని తెలుసుకోవాలని సుజాత హితవు పలికారు.

### పైపై మెరుగులు ఎన్ని దిద్దినా ఉపయోగం ఉండదు

తెలుగుదేశం ప్రభుత్వంలో పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అందరికీ గొప్ప వైద్య సేవలు లభించాయి. మారుమూల ప్రాంతాలకు వైద్యసేవలు అందించడం కోసం మొబైల్ ఆసుపత్రుల్ని టీడీపీ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. సామాన్య, పేద ప్రజల వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా చంద్రబాబునాయుడు కోట్ల రూపాయాల ఆర్థిక సాయం అందించారు. జగన్ రెడ్డి హయాంలో సీఎంఆర్ఎఫ్ పథకం నిర్వీర్యమైపోయింది. చంద్రబాబు హయాంలో ప్రతిపాదనలు పంపి, నిర్మాణం మొదలైన మెడికల్ కాలేజీలను తాను తీసుకొచ్చానని జగన్ రెడ్డి సిగ్గు లేకుండా గొప్పలు చెప్పుకుంటున్నాడు. వైద్యరంగంలో జరుగుతున్న అవినీతి... అక్రమాలను కప్పిపుచ్చడానికే జగన్ రెడ్డి సురక్ష పథకం తీసుకొచ్చాడు. సురక్ష.. సుభిక్ష అని మాటలు చెప్పకుండా ముందు జగన్ రెడ్డి.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగిన వసతులు కల్పించాలి. అవసరమైన మందులు, వైద్య, వైద్యేతర సిబ్బందిని ఏర్పాటు చేయాలి. క్షేత్రస్థాయిలో చేయాల్సింది చేయకుండా.. పైపై మెరుగులు ఎన్ని దిద్దినా ప్రజా రోగ్యం గాలిలో దీపమే అవుతుందని సుజాత స్పష్టంచేశారు.

# పక్షపాతం, రాగద్వేషాలు లేని పరిపాలన ఇదేనా?

శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నా కర్తవ్యాన్ని శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయం గాని, పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాన్ని అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తానని దైవ సాక్షిగా చేసిన ప్రమాణాన్నిజగన్మోహన్ రెడ్డి ఒకసారి గుర్తు తెచ్చుకోవాలి. నిజంగా మీరు చేసిన ప్రమాణంలోనీతి, నిజాయితీ ఉంటే పరిపాలనలో ఈ విధంగా వ్యవహరిస్తారా?ఇదేనా రాజ్యాంగం పట్ల మీరు చూపే నిజమైన విశ్వాసం? విధేయత? ఇదేనా మీ కర్తవ్యాన్ని శ్రద్ధతో,అంతంటీకరణ శుద్ధితో నిర్వర్తించడం అంటే? పక్షపాతం గాని, రాగద్వేషాలుగాని లేకుండా పనిచెయ్యడం అంటే ఇదేనా? ఇటువంటి ఫాసిస్టు, నిరంకుశ, స్వార్ధ పూరిత పరిపాలన భారత దేశ చరిత్రలో ప్రజలు చూసి ఎరుగుదురా? ప్రజాస్వామ్యం లో ఫాసిస్టులకు, ఫ్యూడలిస్టులకు చోటు లేదు. ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు చేపట్టి తీవ్రమైన అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. స్కిల్ డెవలప్ మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్ అంటూ గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని స్కామ్ లుగా అభివర్ణిస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టి మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపారు. లోకేష్‌ను కూడా అరెస్ట్ చేస్తామని అనేక రూపాల్లో వేధింపులకు గురిచేస్తున్నారు. పరిపాలన గాలికి వదిలేసి కేవలం చంద్రబాబును, లోకేష్‌ను వేధించడం,అణచివేయడమే ఏకైక అజెండాగా పెట్టుకున్నది జగన్ రెడ్డి ప్రభుత్వం.

ప్రజలు అధికారం ఇచ్చింది మంచి చేయడానికే తప్ప పగ, ప్రతీకారాలు తీర్చుకోవడానికి మాత్రం కాదు. అధికారం చేతిలో ఉంది కదా అని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి నెలరోజులుగా నిర్బంధించారు. నిజంగా అయనపై ఆరోపణలు చేయడం,కేసులు పెట్టడం అంటే సూర్యుడిపై ఉమ్మి వేయడమే అవుతుంది. జగన్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయి ఉండవచ్చు.వేల కోట్ల రూపాయలు సంపాదించి ఉండవచ్చు.నడమంత్రంగా వచ్చిపడిన అధికారంతో ఆరోపణలు చేసి,ఆధారాలు లేకపోయినా అధికారాన్ని ఉపయోగించి అరెస్టు చేసినంత మాత్రాన చంద్రబాబు గౌరవానికి ఏమాత్రం భంగం కలగదు. ఈ చర్య వల్ల నష్టపోయేది జగన్ అండ్ కో మాత్రమే. ప్రజాస్వామ్యంలో అపరిమిత అధికారాలకు తావు లేదు. ఈ సూక్ష్మం తెలిసి కూడా అధికారం మదంతో, లెక్కలేనితనంతో కొంతకాలం చంద్రబాబుని అరెస్టు చేసి నిర్బంధించి ఉండవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో అధికారానికి పరిమితులు ఉన్నందున జరిగిన తప్పులు సరిదిద్దుకోవడం మంచిది. మంచి, మానవత్వం వున్న వారు ఎవ్వరు జగన్ అండ్ కోలా ప్రవర్తించరు. తాను ఏం చెప్పినా, జనం నమ్ముతారని, ఏం చేసినా జనం ఆమోదిస్తారని ముఖ్యమంత్రి బలంగా నమ్ముతున్నట్టుగా కనిపిస్తోంది. నా ఓటర్లు నాకున్నారని భావిస్తూ తప్పులను సరిదిద్దుకోవడానికి ప్రయత్నించని పక్షంలో జగన్ రెడ్డి త్వరలోనే మూల్యం చెల్లించుకోక తప్పదు. అసత్యాలతో ప్రజలను ఎల్ల కాలం మభ్యపెట్టలేరు.

హద్దులు మీరిన వైసిపి అహంభావులను చిత్తుగా ఓడించడం ఖాయం. ప్రజల తిరుగుబాటుతో ప్రపంచ చరిత్రలో ఎందరో నియంతలు కాలగర్భంలో కలిశారు. ఈజిప్ట్‌లో ముబారక్‌కు ఏమైంది.? జర్మనీలో హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ముస్సోలినీ, సద్దాం హుసేన్, ఇడీ అమీన్, హిట్లర్ ఆలోచనల కలగలిసిన రూపమే జగన్ ది. ప్రజాస్వామ్య ఉద్యమం ద్వారా ప్రజలను చైతన్యపరిచి ప్రజాస్వామ్యాన్ని కాపాడి, వైసిపిని ఇంటికి పంపించడానికి ప్రతిపక్షం తెలుగుదేశం అలుపెరుగని పోరాటం చేస్తుంది. మంచికి-చెడుకు, ధర్మానికి- అధర్మానికి, న్యాయానికి-అన్యాయానికి మధ్య జరిగిన ప్రతి యుద్ధంలో మంచి,ధర్మం,న్యాయమే గెలిచాయి. అహంకారానికి, గర్వపోతులకు ప్రజల చేతిలో శృంగ భంగం తప్పదు. ఓటమి తప్పించుకోడానికి దుర్యోధనుడు మడుగులో దాక్కున్నా బైటకి పిలిపించి ఓడించిన చరిత్ర తెలుసుకోవాలి. అట్లాగే జగన్‌రెడ్డి ప్రజలకు ముఖం చూపకుండా పరదాలమాటున తిరుగుతున్నా ఓడించడం ఖాయం.శిశుపాలుడిని నూరుతప్పుల వరకు శ్రీకృష్ణుడు క్షమించినట్లే జగన్ పట్ల ప్రజలు ఇన్నాళ్లు సహనంగా ఉన్నారు. అన్యాయంగా ఆధారాలు లేకుండా చంద్రబాబుని అరెస్టు చెయ్యడంతో ప్రజల్లో సహనం అంతరించింది. సమయం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రజల కోసం ఉపయోగించాల్సిన అధికారాన్ని చంద్రబాబుపై పగ ప్రతీకారం తీర్చు కోవడానికి ఉపయోగించారు. అధికారంలో వున్నాం ఏదైనా చేస్తాం, ఏదైనా మాట్లాడతాం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న సమస్త విధానాలు అన్ని అ ప్రజాస్వామిక మైనవే కాదు. అనాలోచిత మయినవి, అసంబద్ధమై నవి, నిరంకు శమైనవే, కక్షపూరితమైనవి. అక్రమకేసులు పెట్టి వేధించడం, వ్యక్తిగత ఆస్తులు ధ్వంసం, దాడులు చెయ్యడం, గత ప్రభుత్వం అభివృద్ధి ఆనవాళ్లు కూల్చి వెయ్యడం, సిఐడి పోలీసులతో అక్రమ కేసులు పెట్టడం తారాస్థాయికి చేరింది.ఈ పరిస్థితిలో విసిగి వేసారి వున్న ప్రజల చేతిలో ఓటమి శిక్షకు జగన్ గ్యాంగ్ సిద్ధంగా ఉండాలి.. మేధావులు, విద్యావంతులు, ఆలోచిం చగలిగిన వారు ఇటువంటి ఘోరాలను ఖండించాలి. వ్యక్తిత్వం లేని నెలబారు మనుషులకు అధికారం ఇస్తే పరిణామాలు ఇలానే వుంటాయని ప్రజలు కూడా గుర్తించాలి.

రాష్ట్రాభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెంపొందించడం వంటి అంశాల గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏ బాధ్యతా లేదు. ఎందుకంటే ఆయన ప్రతి దానినీ వ్యాపారంగానే చూస్తారు కనుక. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం, అధికారం, వ్యాపారం, నేరపూరిత వ్యూహాలు కలగాపులగమయ్యాయి.ఈ కారణంగానే అధికారం చేజారకుండా కాపాడుకొనేందుకు జగన్మోహన్ రెడ్డి ఎంతకైనా బరితెగిస్తాడు.జగన్ కుటుంబసభ్యులు కూడా ఇందుకు మినహాయింపు కాదు. అధికారం కోల్పోతే ఆదాయాన్ని కూడా కోల్పోతానన్నదే ఆయన ఆందోళన. అధికారం ఎందుకంటే డబ్బు సంపాదించడానికే అని బలంగా నమ్ముతున్న జగన్మోహన్ రెడ్డి ఆ డబ్బుతోనే వ్యక్తులను, వ్యవస్థలను తన దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే న్యాయ వ్యవస్థను కూడా ప్రభావితం చేయడానికి జగన్ అండ్ కో చేయని ప్రయత్నం లేదు.అందుకు చంద్రబాబు అక్రమ అరెస్టు,రిమాండ్,బెయిల్,కస్టడీ వంటి పరిణామాలే ఇందుకు నిదర్శనం. నీకిది-నాకది ఫార్ములా ప్రయోగించడం, పారిశ్రామికవేత్తలు, ఐఏఎస్ లు, మంత్రులు జైళ్ళకి వెళ్ళడం వైఎస్ పాలన లో జరిగింది. రాష్ట్రాన్ని నిలువు దోపిడి చేసిన ఆర్థిక నేరస్థుడు చెప్పేనీతులు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు. ఒక ఆర్థిక నేరగాడు జైలు నుండి బెయిల్ పై బయటకు రావడమే ఒక వింత అయితే, బయటికి వచ్చి జనం కోసమే పుట్టినట్లు మభ్యపెట్టడం మరొక వింత. నిజంగా జగన్‌కి ప్రజలపై అంత ప్రేమ ఉంటే దోపిడి చేసిన ప్రజాధనం మొత్తాన్ని ప్రజలకు పంపిణీ చేసి నైతిక విలువలతో జగన్ రాజకీయ జీవితం ప్రారంభిస్తే అప్పుడు ఆయన చెప్పే నీతులు గురించి ప్రజలు ఆలోచిస్తారు. ప్రజలను ఉద్ధరిస్తాను అంటు ఎన్ని అబద్దాలు చెప్పినా, ఎన్ని కట్టుకథలు అల్లినా, ఎన్ని ఆదర్శాలు వల్లించినా ప్రజలు నమ్మరు. చరిత్ర ఎరుగని అవినీతి సామ్రాట్ ని అందలం ఎక్కిస్తే మాకు ఏమి మిగిల్చావు జగన్ అంటున్నారు ప్రజలు. మరొకసారి అధికారం ఇచ్చి వారి జీవితాలను కబళింప చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు. ఏది ఏమైనా అధికారం కోసం ఆదర్శాలు నూరిపోస్తూ జనాన్ని బురుడీ కొట్టించాలని చూస్తున్న దగా నాయకుడి చరిత్ర మరోసారి తెలుసుకోవాలి.

అక్రమ కేసులు పెట్టడానికి జగన్ రెడ్డికి ఎటు తిరిగి ఎటు చూసినా చంద్రబాబునాయుడే కనిపిస్తున్నారు. కానీ తాత రాజారెడ్డిని చంపింది సతీష్ రెడ్డి అని ప్రచారం చేసిన జగన్‌రెడ్డి తర్వాత అదే సతీష్ రెడ్డిని తన వైపు మళ్లించుకోవడం ద్వారా ఔదార్యాన్ని ప్రదర్శించారు. తండ్రి రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడానికి ముకేశ్ అంబానీ కారణమని నిందించిన జగన్ రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి అడిగిందే తడవుగా పరిమళ్ నత్వానీకి రాజ్యసభ సభ్యత్వం కల్పించి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు. సొంత బాబాయిని బాత్రూంలో గొడ్డళ్లతో దారుణంగా నరికి చంపిన కేసులో సీబీఐ విచారణ అవసరం లేదని న్యాయస్థానానికి నివేదించడం ద్వారా పెద్దమనసు చాటుకున్నారు. తనపైనే దాడికి తెగబడిన కోడి కత్తి కేసును కూడా మర్చిపోయారు. ఇంత విశాల దృక్పథాన్ని ప్రదర్శించిన జగన్ రెడ్డి తన ప్రత్యర్థి చంద్రబాబు పై వికృత ఆరోపణలు చేస్తూ కేసులు పై,కేసులు పెడుతూ వికృతంగా వ్యవహరిస్తూ అధికారాన్నిపగ, ప్రతీకారం తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నారు. రానున్న రోజుల్లో వైసీపి భవిష్యత్ ఏమిటో ఆలోచించండి. మీ పాపాలు పండి ఏడాది లోపు కేసులు పరిష్కారం అయితే అధినేత జైలుకు వెళ్లాల్సి వస్తే అప్పుడు మీ భవిష్యత్ ఏమిటో ఇప్పటి నుండే ఆలోచించండి. దేశ రాజకీయ చరిత్రలో ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిపై 11 చార్జిషీట్లు వెయ్యడం, అన్నింటిలో ఏ1 ముద్దాయిగా వుండటం, 420 సెక్షన్లు పెట్టడం,16 నెలలు జైలు జీవితం గడిపిన నాయకుడి అవినీతి గురించి నల్లధనం, మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు, బ్రీఫ్ కేసుల కంపెనీల ద్వారా అయిదేళ్లలో లక్ష కోట్లు దోపిడీ చేసి విలువైన పవర్ ప్లాంట్లు,సిమెంట్ కంపెనీలు, పేపర్, టీవి చానల్ ఏర్పాటు, బెంగుళూరు, హైదరాబాద్‌లలో రాజప్రసాదాలు నిర్మించుకున్న అవినీతి గురించి ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని దేశ ఉన్నత న్యాయ స్థానం న్యాయమూర్తులు అడగడం పైనా,నా సర్వీస్ లో ఇన్ని కోణాలు వున్నకేసును నేను చూడలేదని సీబీఐ డైరెక్టర్ మాట్లాడటం, ఆస్తులు సీజ్ చెయ్యడం,ప్రతి శుక్రవారం సీబీఐ కోర్టు బోనులో నిలబడాల్సిరావడం వంటి అవినీతి వలన,అవినీతి చేత,అవినీతి కోసం పార్టీని స్థాపించిన అవినీతి సామ్రాట్ జగన్ రెడ్డి ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం, అవినీతి గురించి చెప్పడం అంటే గురివింద శుభాషితాలు గుర్తుకు వస్తున్నాయి.



టీడీపీ కేంద్ర కార్యాలయంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

## గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం

### గుంటూరులో మన్నవ సుబ్బారావు ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి కార్యక్రమం



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబును కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మన్నవ సుబ్బారావు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ గుంటూరులో 'కాంతితో క్రాంతి' కార్యక్రమం నిర్వహించారు. "గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం" అంటూ ఇళ్లలో లైట్లు ఆపి కొవ్వొత్తులు, కాగడాలు, సెల్ ఫోన్ లైట్లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడమేనా చంద్రబాబు చేసిన తప్పు. తన దార్శనికతతో తెలుగువారిని ప్రపంచ పటంలో నిలిపారన్నారు. అలాంటి వ్యక్తి పట్ల వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.తక్షణమే చంద్రబాబుపై నమోదు చేసిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ వెలగ మహేష్ మాట్లాడుతూ.. సాక్ష్యాధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారు. నెలరోజుల పాటు ఆయనను అక్రమంగా నిర్బంధించడాన్ని ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కుర్రా శంకర్ రావు, జంపని అప్పారావు, పెండ్యాల సత్యనారాయణ, ఉన్నవ శ్రీనివాసరావు, అన్నే అజయ్ కుమార్, నార్నె లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలోవున్న రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే ఈ పోరాటం

### ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలంతా కలిసి రావాలి - హైదరాబాద్‌లో కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): గత 25 రోజులుగా తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఈ పోరాటం కేవలం చంద్రబాబు కోసం మాత్రమే కాదని రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి అని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు అనంతపురం నగరంలోని తన నివాసంలో కాంతితో క్రాంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలకు చెందిన టిడిపి శ్రేణులతో కలిసి ఆయన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన మాజీ మంత్రి పరిటాల సునీత అక్కడే తమ కుటుంబ సభ్యులతో కలిసి కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలియజేశారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో విద్యుత్ దీపాలు అన్ని ఆర్పి కొవ్వొత్తులు సెల్ ఫోన్ల లైట్ల వెలుగులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబుకు అనుకూలంగా, సైకో పోవాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత 25 రోజులుగా అన్ని వర్గాల వారు చంద్రబాబుకు మద్దతుగా పోరాటం సాగిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రజలందరికీ ఈ అక్రమ అరెస్టు గురించి తెలిపేందుకు కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అంధకారమైందని ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు అనే వెలుగు రాష్ట్రానికి ఎంతో అవసరమని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.




# బాబుకి మద్దతుగా కోటి కాంతులై వెలిగిన తెలుగు రాష్ట్రాలు..



హైదరాబాద్ లో బాబుకు మద్దతుగా కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం చేపడుతున్న నందమూరి సుహాసిని



కడపలో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో నిరసన చేపడుతున్న ఆర్.శ్రీనివాస్ రెడ్డి ఆయన భార్య మాధవిరెడ్డి



కావాలిలో మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిరసన



దెందులూరులో శ్రేణుల కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన



గురజాలలో తెలుగు మహిళల కొవ్వొత్తుల ప్రదర్శన



కర్నాటకలో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తుల నిరసన చేపడుతున్న కార్యకర్తలు



విజయనగరంలో చంద్రబాబుకు మద్దతుగా దీపాలు వెలిగించి ఆందోళన చేపడుతున్న కార్యకర్తలు



తిరుపతిలో కొవ్వొత్తుల నిరసన చేపడుతున్న కార్యకర్తలు

## రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై కేసులు

### ఇన్నాళ్లయినా ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారు: నిమ్మల



అమరావతి: చంద్రబాబుపై అక్రమంగా కేసు పెట్టి ఆయనను రిమాండుకు పంపారని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు విమర్శించారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం రాత్రి కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్న నిమ్మల మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా రిమాండ్‌కు పంపించి 29 రోజులు గడిచినా న్యాయస్థానానికి ఒక రుజువుగానీ, ఒక ఆధారం గానీ ఈ ప్రభుత్వం చూపలేకపోయిందన్నారు. చంద్రబాబుపై కక్ష పూరితంగా, కుట్ర పూరితంగా, రాజకీయ ప్రేరేపితంగానే అయన పై కేసులు నమోదు చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైంది. అందుకే నేడు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పిలుపునిస్తే ఈ రాష్ట్రంలోని 5 కోట్ల మంది తెలుగు ప్రజలే కాదు దేశంలోని, విదేశాల్లో ఉన్న తెలుగువారు సైతం చంద్రబాబు కు అండగా, తోడుగా వస్తున్నారు. కాంతితో క్రాంతి అనే కార్యక్రమానికి పిలుపునిస్తే కుటుంబ సమేతంగా ఇంటి ముందుకు వచ్చి చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో సంఘీభావం తెలిపారు. జగన్ వైఖరికి నిరసన తెలిపారు. తెలుగు ప్రజానీకం తెలుగుదేశం పార్టీకి అండగా ఉంది. రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. జగన్ ఈ నాలుగున్నర సంవత్సరాల అసమర్థ, అవినీతి పాలనను ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారనే జగన్ చంద్రబాబును జైలుకు పంపారు. ఇసుక కుంభకోణంలో దోచేసిన రూ.42 వేల కోట్ల గురించి ప్రశ్నించినందుకు చంద్రబాబును అరెస్టు చేయించారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రుజువులు, ఆధారాలు లేని కేసులు పెట్టి వేధిస్తున్నాడనేది నేడు ప్రజలందరికీ అర్థమైపోయింది. అందుకే ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా వచ్చి జగన్ కు బుద్ధి వచ్చే విధంగా నిరసనలు తెలిపారని నిమ్మల అన్నారు.




టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అమెరికాలోని సియాటిల్ నగరంలో నిరాహార దీక్ష చేపడుతున్న ప్రవాసాంధ్రులు

# వెలుగులతో అయినా సైకో జగన్‌కు జ్ఞానోదయం కావాలి

**చీకటి గదుల్లో మగ్గిపోవడం కాదు.. కాస్త వెలుగులు చూడు జగన్ - చిలకలూరిపేటలో కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): సాంప్రదాయ పరంగా సరైన వాతావరణాన్ని సృష్టించడానికి చేసే మొదటి పని ఒక దీపాన్ని వెలిగించడమని.. ఉపనిషత్తు కూడా మనసులోని చీకటిని పారద్రోలే మార్గాన్ని ఉపమాలంకారంలో జ్యోతితో పోల్చింది కాంతిని అని.. ఈ దీపపు కాంతులతో అయినా సైకో జగన్‌లో కాస్తయినా జ్ఞానోదయం కలగాలని కోరుకుంటున్నట్లు మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మంచి, చెడు, చిన్నాపెద్ద, ధర్మం, న్యాయం అనే కనీస ఇంగితం రావాలన్నారు. ఎంతసేపు కుట్రలు, కుతంత్రాలు, మానసిక భయాలు పెట్టుకుని ప్రత్యర్థులను ఎలా దెబ్బతీయాలని ఆ తాడేపల్లి చీకటి గదుల్లో కూర్చుని మగ్గిపోవడం కాకుండా కళ్లు తెరిచి ఈ దీపాల్ని చూస్తే జగన్‌కు కాస్తయినా జ్ఞానోదయం అవుతుందని ఆయన అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా, ఆయనకు మద్దతు తెలుపుతూ చిలకలూరిపేటలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నరసరావుపేట రోడ్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. దీపాలు, కొవ్వొత్తులు, మొబైల్ టార్చ్‌లు, టార్చ్‌లైట్ల వెలుగులు ప్రదర్శిస్తూ సామూహిక నిరసన తెలిపారు.

## విలేకరులపై అంత నోటి దురుసుగా ఎందుకు అంబటి?

**వాళ్లేమైనా నీ సంజనా, సుకన్యా ఫోన్ నెంబర్లు అడిగారా?**

**ఈనాడు, ఆంధ్రజ్యోతి విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన నోటిపారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబుకి టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్ కౌంటర్**



అమరావతి (చైతన్యరథం): పత్రికా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబును ప్రశ్నించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి విలేకరులపై ఆయన దురుసుగా ప్రవర్తించటం సిగ్గుచేటని దూండిరాకేష్ ధ్వజమెత్తారు. రైతులకు నష్టం వాటిల్లుతుందన్న సంగతి ప్రస్తావించిన విలేకరులపై మంత్రి అంబటి రాంబాబు మీకు నేను సమాధానం చెప్పవలసిన అవసరం లేదని నా ప్రెస్ మీట్ నా ఇష్టం అని దురుసుగా ప్రవర్తించటం ఏంటని నిలదీశారు. విలేకరులు అడిగింది సంజనాదో... సుకన్యాదో ఫోన్ నెంబర్ అయితే ఇవ్వాల్సిన పనిలేదని, కానీ విలేకరులు అడిగింది రాష్ట్ర పరిస్థితుల గురించి కాబట్టి ఒక బాధ్యత కలిగిన మంత్రిగా కచ్చితంగా సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. ఆర్నెల్ల తర్వాత ప్రభుత్వం మారుతుందని అప్పుడు ప్రజాక్షేత్రంలో అంబటి రాంబాబుతో ప్రతి ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పించే బాధ్యత నారా లోకేశ్ తీసుకుంటారని దూండి రాకేష్ హెచ్చరించారు.



గుంటూరులో అఖిలపక్ష నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న మన్నవ మోహనకృష్ణ

## కాంతితో క్రాంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు చైతన్యరథం: చంద్ర బాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్‌లో, శాంతి నగర్, 25వ డివిజన్ బుజబుజనెల్లూరులో శనివారం నాడు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అత్యంత కష్టకాలంలో ఉన్నా, అధికారపార్టీ నేతలు నన్ను, నావెంట నడిచే నేతలను వేదిస్తున్నా, బెదిరిస్తున్నా ఒక పట్టుదలతో ఈ కార్యక్రమానికి విచ్చేసిన నా తల్లి, తండ్రి వయసువుండే వాళ్ళ పాదాలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నానన్నారు. రాష్ట్రంలో ఏ సర్వేచేసినా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని చెబుతున్నాయన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్ష మందికి ఉద్యోగాలు కల్పించి, మరో లక్షా పదిహేనువేలమందికి శిక్షణ ఇప్పించిన నారా చంద్ర బాబు నాయుడుపై ఈ దుర్మార్గపు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్రమ కేసుపెట్టడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, క్లస్టర్ ఇంఛార్జులు ఊరందూరు సురేంద్ర బాబు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, డివిజన్ ఇంఛార్జ్ రసూల్, డివిజన్ అధ్యక్షులు పూడి ఆనంద్ బాబు, టీడీపీ నాయకులు మునీర్, నందిపాటి శ్యామ్, శశిధర్, దల్లా భాస్కర్, కుమార్ హరి కుమార్, ఇజ్రాయెల్, సింహాచలం, నగిరి శేఖర్, తంజావూరు మల్లికార్జున, మారుతీ, గజరా నరేష్, సుభాష్, సుగుణా రెడ్డి, ప్రోహిత్, మొజి బాబు, కాకాని మహేష్, పూడి హితిష్ చంద్ర, బట్టా సుమన్, కరుణాకర్, బట్టా చైతన్య, జనార్దన్, లక్ష్మయ్య రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి, బి శేషు, పి నరేష్, హరినాయుడు, రఫీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబును వేధించడమే లక్ష్యంగా అక్రమ కేసులు

**జగన్ రెడ్డి ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ అద్దంకిలో టీడీపీ శ్రేణుల పాడె యాత్ర**



అద్దంకి టౌన్ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని ఖండిస్తూ అద్దంకి మండల టీడీపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు 25వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. చంద్రబాబుకు అరెస్టును ఖండిస్తూ సైకో పాలనకు చరమగీతం పాడాలని కోరుతూ వినూత్నంగా పాడెయాత్ర చేపట్టి నిరసన చేపట్టారు. చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టి జగన్ రెడ్డి అండ్ కో రాక్షస ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబును వేధించడమే లక్ష్యంగా ఆధారాలు లేని కేసులు అక్రమంగా ఇరికించారని, ఈ కేసులో ప్రభుత్వం కోర్టులో ఇప్పటి వరకు సరైన అధారాలు ఒక్కటి కూడా చూపించలేకపోయిందన్నారు. సిల్క్ కేసులో ఏదో అవినీతి జరిగిపోయిందని దుష్ప్రచారం చేసిన వైసీపీ గ్యాంగ్ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ దొంగ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, హైదరాబాద్ లాంటి ప్రాంతంలో ఐటీ పరిశ్రమను అభివృద్ధి చేశారన్నారు. అలాగే ఐటీ రంగంలో ఎంతో మంది శిక్షణ పొంది దేశ విదేశాల్లో లక్షలాది రూపాయల జీతంతో ఉద్యోగాలు పొందేలా కృషి చేసిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని నేతలు తెలిపారు.



గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. బాబుతో మేము అంటూ ప్రమిదలను వెలిగించారు. వాటిచుట్టూ క్యాండిల్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం అంటూ నినాదాలు ఇచ్చారు.

## అంధకారంలో కూరుకుపోయిన ఏపీకి వెలుగులు రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

**గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన**



గుంటూరు (చైతన్యరథం): అంధకారంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ మళ్ళీ వెలుగులోకి రావాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ పిలుపులో భాగంగా చంద్రబాబుకి మద్దతుగా పిలుపునిచ్చిన కాంతితో క్రాంతి కార్యక్రమం గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు నగర టిడిపి అధ్యక్షుడు దేగల ప్రభాకర్ తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. అంధకారంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ మళ్ళీ వెలుగులోకి రావాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. మొదట చంద్రబాబుపై 3700 కోట్ల రూపాయలు స్కామ్ చేసారని అన్నారు.. తర్వాత 375 కోట్లని మాట మార్చరు... ఇప్పుడు కేవలం 27 కోట్లు ఎన్నికల బాండ్ రూపంలో వచ్చిందని అన్నారు. కాబట్టి చంద్రబాబుపై పెట్టిన కేసు అక్రమమని అర్థమవుతుంది. నిరాధారమైన ఈ కేసులో చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావడం ఖాయమని అన్నారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ జగన్ రెడ్డి చిమ్మిన చీకట్లలో కూరుకుపోయిన యువత, విద్యార్థుల జీవితాలలో వెలుగులు వికసించాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందని తెలియజేస్తూ ఈ విధంగా దీపాల వెలుగుతో చంద్రబాబుకి మద్దతు పలుకుతూ గాడితప్పిన ప్రజాస్వామ్యం గాడిలోకి రావాలంటే పౌర సమాజమంతా ఏకమై ప్రజాస్వామ్య పరిరక్షణ మహోద్యమంలో భాగస్వాములై వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబుపై రాజకీయ కక్షతోనే కేసులు..

# తప్పు చేశారని ఆధారం చూపలేకపోయిన వైసీపీ

- మంత్రాలయంలో పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలో కూర్చున్న లీగల్ సెల్ (లాయర్లు)



మంత్రాలయం (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులు రాజకీయ కక్షతోనే తప్పు చంద్రబాబు ఎలాంటి నేరం చేయలేదు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వారు మంత్రాలయంలో చంద్రబాబుకు మద్దతుగా మేము సైతం అంటూ మంత్రాలయం నియోజకవర్గం లీగల్ సెల్ నాయకులు అధ్యక్షులు బాబురావు, జగన్నాథ్ రెడ్డి, గురు ప్రసాద్, కోసిగి వీరేష్, జక్కనగేని వెంకటేశ్వర్లు, హనుమేష్ , తాయన్న, వీరేష్ గౌడ్, చావిడి వెంకటేష్, విజయరామిరెడ్డి, రవితేజ శెట్టి, రాజు ,నరసింహులు ,నాగరాజ్, జిలాన్ భాష, ఉదయ్, తదితర న్యాయవాదులు దీక్షలో కూర్చున్నారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన కేసుకు దమ్ముంటే జగన్ ప్రభుత్వం ఆధారాలు చూపించాలని సవాలు విసిరారు, చంద్రబాబుకు, లోకేష్ బాబుకు వస్తున్న ప్రజా అదరణ ఓర్వలేకనే రాజకీయ కక్షతో కేసులు పెట్టారు తప్పు చంద్ర బాబు ఇలాంటి తప్పు చేయలేదని న్యాయవాదులు కూడా చంద్రబాబు ఏమి చేయలేదని లాయర్ కూడా తెలుసు కాబట్టి చంద్రబాబు కడిగిన అణిముత్యంలో బయటకు వస్తాడని పాలకుర్తి తిక్కారెడ్డి రెడ్డి అన్నారు.

చంద్రబాబు కోసం ప్రపంచం మొత్తం పోరాటం చేస్తుంది రాష్ట్రంలో ప్రజలు కూడా గమనిస్తూనే ఉన్నారు అని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం కట్టబెడుతున్నారని మంత్రాలయం నియోజకవర్గం లో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని పాల కుర్తి తిక్కారెడ్డి రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షు లు బాపురం సుధీర్ రెడ్డి, మంత్రాలయం మండ లం కన్వీనర్ పన్నాగ వెంకటేశప్ప స్వామి, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్ , వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్ శెట్టి, టీపీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, పంపాపతి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, అశోక్ రెడ్డి, యస్ సి సెల్ సీనియర్ నాయకులు కోసిగి మారెప్ప, యోబు, రాగన్న, గవిగట్టు ఈరయ్య, గుడాలి ఈరయ్య, డీలర్ నరసన్న, అంపయ్య, జనార్ధన్, కేశన్న, అబ్దుల్ సాబ్, ప్రభాకర్ రెడ్డి, హుస్సేని, గుండేష్, మారేష్, లింగమూర్తి, ఐటీడీపీ సాల్మన్ రాజ్, చిదానంద, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాక్షస పాలనను తరిమికొడదాం, టీడీపీని గెలిపించి రాష్ట్ర భవిష్యత్తు కాపాడుదాం




- కోవెలమూడి రవీంద్ర

గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం అధినేత అక్రమ అరెస్టుకు నిరసనగా నల్లచెరువు మెయిన్ రోడ్డులో ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) ఆధ్వర్యంలో 18,20వ డివిజన్ ల ప్రజలు నిరహార దీక్షలు చేసారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలనను తరిమి కొట్టాలని వైకాపా పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్ని నిర్వీర్యం అయ్యాయని ప్రభుత్వ వ్యతిరేకతను పక్కదోవ పట్టించేందుకే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైసీపీ పాలనను తరిమికొట్టడానికి ప్రజలందరు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు.

## న్యాయం ఆలస్యం కావచ్చేమో.. ధర్మం మావైపే ఉంది : తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : న్యాయం ఆలస్యం కావచ్చేమో కానీ ధర్మం మావైపే ఉంటుంది చంద్రబాబు నాయుడు ఏనాడు తప్పు చేయరంటూ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం నాడు నారా చంద్రబాబు నాయుడుఅక్రమ అరెస్టును ఖండిస్తూ, వెంటనే నారా చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని "బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 25వ రోజు దీక్షలో పాల్గొన్న కంచికచర్ల మండలం పరిటాల గ్రామ తెదేపా నేతలకు జనసేన మరియు తెదేపా నేతలు దండలను వేసి వారి దీక్షను ప్రారంభింప చేయడం జరిగినది. భారత రాజ్యాంగం కాపాడబడాలి, న్యాయం, ధర్మం జరగాలి, రాజ్యాంగం గొప్పది. జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. రాష్ట్రంలోని ప్రజలు, అన్ని రాష్ట్రాల, జాతి సంపద చంద్రబాబు నాయుడు గురించి ప్రతి ఒక్కరూ చెబుతున్నారు, ఆయన కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేస్తున్నారు. రాజకీయాలు శాశ్వతం కాదు. అన్ని రోజులు ఒకేలా ఉండవు. రేపు వచ్చేది తెలుగుదేశ ప్రభుత్వమే. సైకో పోవాలి సైకిల్ రావాలి.

## ఆంధ్రరాష్ట్రంలో నియంత పాలన సాగుతుంది

- డోన్ నియోజకవర్గ టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి
- 25వ రోజు నిరాహారదీక్ష లో కూర్చున్నా డోన్ పట్టణ టీడిపి నాయకులు



డోన్ (చైతన్యరథం): నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో "మేము సైతం" అంటూ డోన్ లో 25వ రోజు డోన్ పట్టణ టీడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, నిరాహారదీక్షలో కూర్చున్నా వారికి సంఘీ భావం తెలిపారు. అదేవిధంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లా డుతూ... మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడుబయటకు వచ్చేవరకు ఈ పోరాటాలను ఉధ్రుతం చేయాలని, రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

నేడు వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు వివరిస్తూ ఎండగడుతున్నాడనే ఉద్దేశ్యంతోనే అక్రమ అరెస్ట్ లకు పాల్పడుతున్నారని. నేడు రాష్ట్రం అభివృద్ధి చెందక, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు తరలి పోతున్నా పరిస్థితిని మనమంతా చూస్తున్నామని , ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.

**దీక్ష లో కూర్చున్నా వారు:** నంద్యాల జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షులు అజీజ్, టీసీ సెల్ ఉపాధ్యక్షులు ధను,వీరాంజి, మైనారిటీ కమిటీ నాయకులు అలిబాబా, శేఖర్ గౌడ్,పెద్ద కాంత్, షాషా,జయరాముడు , మాబు,రామాంజినేయులు,బ్రహ్మయ్య, మెకానిక్ భాష, భాష, వేంకటేశ్వర్లు , బిఎడ్ భాషా, మల్లిఖార్జున, శివ, దాన్ శీను, పార్థు సారధి రెడ్డి, వెంకటాపురం రాజు, ఫిలిప్ , జహరుద్దీన్, జ్యోతి ఫోటో స్టూడియో శ్రీను, మోహన్, ఫక్రుద్దిన్, మధు, వంశీ, హర్ష తదితరులు...

**సంఘీభావం తెలిపిన వారు:** రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టీడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, డోన్ మండలం టీడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టీడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టీడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ రెడ్డి,అడ్వకేట్ లక్ష్మిశెట్టి క్రిష్ణప్ర సాద్, నియోజకవర్గ టీడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, నియోజకవర్గ టీడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, గోవిందరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

## ఆధారాలు లేని కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టు దారుణం : ఎరిక్షన్ బాబు

- యర్రగొండపాలెంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకుల నిరాహార దీక్షలు



యర్రగొండపాలెం(చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని యూనియన్ బ్యాంక్ నందు బాబు కోసం నేను సైతం అంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... ఆధారాలు లేని కేసులో చంద్రబాబు అరెస్టు అక్రమమని, చంద్రబాబును అరెస్ట్ చేస్తే టిడిపి వెనక్కు తగ్గుతుందని వైసిపి ఆలోచన అవివేకమని పేర్కొన్నారు.

పిచ్చి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కేసును కొట్టివేసి చంద్రబాబును విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు, టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

- మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

మార్కాపురం (చైతన్యరథం): నేను సైతం బాబు కోసం అంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా మార్కాపురం పట్టణంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ సోదరులు ఒకరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు మీద 28 అక్రమ కేసులు బనాయించినా కూడా ఒక కేసును నిరూపించలేక పోయారని ఇప్పుడు జగన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేశారు అని ఇప్పటికీ దానికి సంబంధించిన సాక్షాలను కోర్టులో సబ్మిట్ చేయలేకపోయారని త్వరలోనే బాబు నిక్షేపంగా విడుదలవుతారు అని తెలిపారు.

రాత్రి చంద్రబాబు నాయుడుకి సంఘీభావంగా మార్కాపురం నియోజకవర్గంలో రాత్రి 7 గంటల నుండి 7.05 నిమిషాల వరకు ప్రతి ఇంట్లో లైట్లు ఆపివేసి కొవ్వొత్తులు వెలిగించాలని "కాంతితో క్రాంతి" కార్యక్రమం నిర్వహించాలని బాబుతో నేను అంటూ ఫోటో తీసి సోషల్ మీడియాలో పంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు అని తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కొత్త ఓట్ల చేర్పులు, దొంగ ఓట్ల తొలగింపు పై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు.



# "మహాశక్తి"తో జగనాసుర పాలనకు చరమగీతం

- కట్టెల పొయ్యి పై వంటా - వార్పుతో మహిళల నిరసనాగ్రహం
- మహిళలపై దాడులు, హింసాత్మక సంఘటనలతో వైసీపీ పాలన
- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ



కాకినాడ రూరల్(చైతన్యరథం) : చంద్రబాబును జైలుకు పంపి 29 రోజులు అవుతున్న స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతిపై సిఐడి కోర్టుకు ఒక్క ఆధారం చూపలేకపోయిందని కేవలం రాజకీయ కక్షతో వ్యవస్థల్ని మేనేజ్ చేసి అక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచుతున్నారని ఇది దుర్మార్గపు చర్య అని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ ఆయన విడుదలను కాంక్షిస్తూ కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి అధ్వర్యంలో వలసపాకల సెంటర్ లో మహిళలతో రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. బాబుకి తోడుగా మేము సైతం అంటూ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ జగన్ ప్రభుత్వం పై అగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు కట్టెల పొయ్యి పై వంటా వార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ మాట్లాడుతూ... రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి చంద్రబాబు అని, విభజన గాయాలతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఏర్పాటైన రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చారని, స్త్రీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని అని అన్నారు. గడిచిన నాలుగేళ్ల వైసీపీ పాలనలో మహిళలపై దాడులు, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరాయని, గతంలో ఎన్నడూ లేనివిధంగా మహిళలకు రక్షణ కరువైందన్నారు.

సీఎం జగన్‌కు మహిళలంటే గౌరవం లేదని, గత ఎన్నికలకు ముందు మహిళలకోసం ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ...తెలుగుదేశం హయంలో చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం 98లక్షల మంది డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ పథకం కింద ఒక్కొక్కరికి 10వేల చొప్పున తిరిగి చెల్లించనక్కర లేని ఆర్థిక సహకారం అందిం చారని కొనియాడారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.1050 పైగా ఉండడం తో నేడు రాష్ట్రంలో గృహిణిలు గ్యాస్ పొయ్యి పై వంట చెయ్యలేని పరిస్థితుల్లో ఉన్నారని చంద్రబాబు అధికారంలోకి వచ్చాకా మహా శక్తి పథకం ద్వారా ప్రతీ ఒక్క కుటుంబానికి 3 ఉచిత సిలిండర్లు, ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కలిగిస్తారన్నారు. ఆడదంటే మహాశక్తి అని, రానున్న ఎన్నికల్లో మా శక్తిని నిరుపిస్తామని ఈ జగనాసుర దుష్ట పాలనకు చరమ గీతం పాడి చంద్రబాబును మళ్లీ సీఎంగా చేసేలా మహిళలంతా కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ సాధికారిక సమితి కన్వీనర్, కాకినాడ రూరల్ నియోజక వర్గ పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు, టీడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో నారా లోకేష్‌ని కలిసి సంఘీబావం తెలియజేసిన సుగవాసి ప్రసాద్ బాబు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఢిల్లీ నుండి వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబుని కలిసి సంఘిబావం తెలియజేసిన మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు, లోకేష్ బాబు ప్రసాద్ బాబు ని ఆప్యాయంగా పలకరించి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ చేయబోయే పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ బాబు నిన్న లోకేష్ బాబుతో అక్కడే వుండి ముఖ్యనాయకులతో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడే కార్యాలయంలో ఉన్న మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్పని, మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్‌ని,గోరంట్ల బుచ్చయ్య చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి పలు రాజకీయ అంశాల గురించి మాట్లాడారు.

# టీడీపీ నిరసనలతో వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది




- ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఉద్యమంతో అల్లాడిపోతున్నారు
- చంద్రబాబు అరెస్టు తర్వాత టీడీపీ మరింత శక్తివంతమైంది
- రామగిరి నిరసన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- దీక్షకు సంఘీభావం తెలిసిన గుండుమల తిప్పేస్వామి

రాప్తాడు (చైతన్యరథం): ఒకటి కాదు రెండు కాదు దాదాపుగా 25 రోజులుగా సాగుతున్న టిడిపి ఉద్యమంతో వైసీపీ నాయకులకు భయం పట్టుకుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలంలో 25వ రోజు జరిగిన నిరసన దీక్షలో యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాదవ సాధికార సమితి అధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్ యాదవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకధాటిగా 25 రోజులు పాటు నిరసన కార్యక్రమాలు జరిగిన సందర్భాలు రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ చూడలేదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత కేవలం పార్టీ శ్రేణులే కాకుండా అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ముఖ్యంగా పార్టీ నాయకులు ఎక్కడ వెనక్కు తగ్గకుండా ప్రభుత్వానికి నిరసనల హోరు అంటే ఏంటో చూపించారన్నారు. ఎప్పుడూ బయటికి రాని వారు కూడా చంద్రబాబుకు మద్దతుగా రోడ్లపైకి రావడం మాకు ఆశ్చర్యంగా కనిపించిందని శ్రీరామ్ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అంశంలో ఎలాంటి తప్పు చేయకున్నా ఆయన్ని అరెస్టు చేశారన్నారు. ఒక్క రామగిరి మండలంలోనే వందల సంఖ్యలో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కింద శిక్షణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. 4 లక్షల మందికి ట్రెనింగ్ ఇచ్చినట్లు శ్రీరామ్ తెలిపారు. ఇలా మంచి చేసిన వ్యక్తిని జైలుకు పంపించారని రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని ఇబ్బంది పెడుతూ నాశనం చేస్తున్న జగన్ మాత్రం బయట ఉన్నారు. ధర్మవరం రాప్తాదు లాంటి ప్రాంతాల్లో ముస్లింలు కురబలు లాంటి బలమైన సామాజిక వర్గాలు ఏకమై రోడ్లపైకి రావడంతో ఎమ్మెల్యేలకు వణుకు పుట్టుకుందన్నారు. తమ భవిష్యత్తు ఏంటో తెలియక సతమతమవుతున్నారని శ్రీరామ్ అన్నారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఎంతో మంచి చేసిన చంద్రబాబు జైలుకు వెళ్తే.. ఇక అనుక్షణం అవినీతి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వైసిపి నాయకులు ఎక్కడ ఉంటారో చూసుకోవాలన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను శ్రీరామ్ ప్రస్తావించారు. వైసీపీ నాయకుల పరిస్థితి రానున్న రోజుల్లో చాలా దయనీయంగా ఉండబోతుందని శ్రీరామ్ అన్నారు. యుద్ధంలో దేశం కోసం పని చేసిన వారికి మెడల్స్ ఎలాగా వస్తాయో.. ప్రజల కోసం కష్టపడే రాజకీయ నాయకులకు కూడా కేసులు అలా వస్తున్నాయని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు ఇవాళ కోర్టులో న్యాయం జరగకపోవచ్చు కానీ... రేపు కచ్చితంగా న్యాయం జరిగి తీరుతుందని అన్నారు. అప్పటివరకు మన పోరాటాన్ని కొనసాగిద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు...

# ఓటమి భయంతోనే చంద్రబాబు అక్రమ అరెస్టు

- మండిపడ్డ పల్లె రఘునాథరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): ఎవరి కళ్లల్లో ఆనందం కోసం సీఐడీ పనిచేస్తోందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రశ్నించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రతిపక్ష నాయకునిగా ఉన్న చంద్రబాబును కేవలం ఆరోపణలతో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం అప్రజాస్వామికమని, అత్యంత దుర్మార్గమన్నారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి మండల పరిధిలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులకు ఆయన తన సంఘీభావం తెలియజేశారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందన్న భయంతోనే టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్రమ కేసు లు బనాయించారని అన్నారు. రాష్ట్రంలో ప్రజాధనాన్ని కొల్ల గొట్టి లక్షల కోట్ల అక్రమార్జనతో ఆర్థిక తీవ్రవాదిగా పేరొందిన సైకో సీఎం జగన్‌రెడ్డి ఢిల్లీలో జరిగిన వామపక్ష తీవ్రవాద నిర్మూలన సదస్సుకు హాజరుకావడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో నియంత పాలన నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత యువత పైనే ఉందన్నారు. రానున్న ఏడాది జరగనున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమిదే విజయమని, అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును ఇలా ఇబ్బందులు పెట్టడం దారుణమని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీని మట్టి కరిపించడం ఖాయ మన్నారు. టీడీపీకి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిస్థాయిలో మద్దతివ్వడం ఆనందదాయకమన్నారు.

# పార్టీ విరాళాన్ని లంచంతో పోల్చుతారా?

- జగ్గయ్యపేట రిలే నిరాహార దీక్షకు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు సంఘీభావం

జగ్గయ్యపేట (చైతన్యరథం): చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ "బాబుతో నేను... బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అంటూ టీడీపీ శ్రేణులు జగ్గయ్యపేట పట్టణంలో గత 29 రోజులుగా దీక్ష శిబిరంలో కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేపడుతున్నారు. శనివారం జగ్గయ్యపేట టీడీపీ లీగల్ సెల్, జగ్గయ్యపేట మండలం మల్కాపురం బలుసుపాడు గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు మాజీమంత్రి నెట్టెం రఘురాం తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎటువంటి అవినీతి జరగని కేసులో చంద్రబాబును అక్రమ కేసులతో ఇరికించి జగన్ అండ్ కో పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబును 29 రోజులుగా జైల్లో ఉంచిన జగన్ గ్యాంగ్ ఇప్పటి వరకు ఒక్క ఆధారం కూడా కోర్టుకు ఇవ్వక పోవడంతోనే ఈ కేసులోని డొల్ల తనం బయటపడు తుందన్నారు. సిల్క్ డెవలప్మెంట్ కేసులో మొదట రూ.3 వేలు కోట్లు అవినీతి జరిగిందని చెప్పిన ప్రభుత్వం... అనంతరం 300 కోట్లు అంటూ విషప్రచారం చేశారు. చివరకు రూ.27 కోట్లు అక్రమంగా పార్టీ ఖాతాల్లో జమ అయ్యాయయని చెబుతున్నారు. పార్టీకి వచ్చిన విరాళాలను సైతం లంచాలుగా చూపిస్తున్నారంటే ఇంతకంటే దౌర్భగ్యాం మరోకటి ఉండదన్నారు. రాష్ట్రంలో సీఐడి సైతం జగన్ జేబు సంస్థగా మారిపోయిందని, కోర్టులను సైతం తప్పుదారి పట్టించడం దారుణమన్నారు. ఎటువంటి అవినీతి జరగని ఈ కేసుల నుంచి చంద్రబాబు కడిగన ముత్యంలా బయటకు వస్తారని నెట్టెం రఘురామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయకోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాబు కోసం అలుపెరగని పోరాటం




ఉరవకొండలో మెడకు ఉరితాళ్లు తగిలించుకుని నిరసన తెలుపుతున్న టీడీపీ కార్యకర్తలు


నిడదవోలులో నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


మంత్రాలయంలో న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష


రాజంపేటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


పత్తికొండలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కే.ఈ శ్యామ్‌బాబు


ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


అనకాపల్లిలో చంద్రబాబుకు మద్దతుగా ఆందోళన తెలుపుతున్న కార్యకర్తలు


విజయవాడ పెర్రీ వద్ద జలదీక్ష చేపడుతూ కృష్ణమ్మకు సారె సమర్పిస్తున్న ఉమ్మడి కృష్ణ జిల్లా నేతలు


అనంతపురం రాయదుర్గంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టిన మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు


చంద్రబాబుకు మద్దతుగా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


తాడికొండలో 25వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష


నందిగామలో దీక్ష చేపట్టిన కార్యకర్తలకు నిమ్మరసం ఇస్తున్న నేతలు


పాలకొల్లులో శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు


పి.గన్నవరం నియోజకవర్గంలో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


ఒంగోలులో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష

# చంద్రుడు రావాలి.. వెలుగు తేవాలి!




చంద్రబాబుకు మద్దతుగా కాంతితో క్రాంతి కార్యక్రమంలో నిరసన తెలుపుతున్న వల్లె రామయ్య కుటుంబ సభ్యులు


పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద కాగాడల ప్రదర్శన చేపడుతున్న కార్యకర్తలు



గుంటూరులో వినూత్నరీతిలో దీపాలు వెలిగించి ఆందోళన వ్యక్తం చేస్తున్న తెలుగుయువత నేతలు


నెల్లూరు బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి నిరసన ర్యాలీ


చంద్రబాబుకు మద్దతుగా పొన్నూరులో కొవ్వొత్తుల వెలగించి నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


చిలకలూరిపేటలో శ్రేణులతో కలిసి కాంతితో క్రాంతి కార్యక్రమం చేపడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి


టీడీపీ కేంద్రకార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్యాలయ సిబ్బంది



విజయవాడ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య నివాసంలో చంద్రబాబుకు మద్దతుగా దీపాలు వెలిగించిన చిత్రం


చిత్తూరు జిల్లా పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ కార్యకర్తల కొవ్వొత్తుల నిరసన


చంద్రబాబుకు మద్దతుగా విశాఖ తూర్పు నియోజకవర్గంలో తెలుగు మహిళల కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమం


శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో చంద్రబాబుకు మద్దతుగా నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


వెలిగండ్లలో చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు


కాంతితో క్రాంతి కార్యక్రమంలో భాగంగా సెల్‌ఫోన్ లైట్లతో నిరసన వ్యక్తంచేస్తున్న మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి


చంద్రబాబుకు మద్దతుగా దీపాలు వెలిగించి నిరసన తెలుపుతున్న చిత్రం


దర్శి పట్టణంలో బాబుకు తోడుగా అంటూ కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ప్రజలు

# చంద్రుడు రావాలి.. వెలుగు తేవాలి!





చంద్రబాబుకు మద్దతుగా కాంతితో క్రాంతి కార్యక్రమంలో నిరసన తెలుపుతున్న రమేష్‌కుమార్ రెడ్డి



చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఓ కుటుంబం




గుర్రంకొండలో దీపాలు వెలగించి నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



కనిగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



చంద్రబాబుకు మద్దతుగా విజయవాడలో జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలగించి నిరసన తెలుపుతున్న చిత్రం



రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లిలో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



ఒంగోలులోని కొప్పోలులో చెరువు వద్ద తెలుగు మహిళల కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న చిత్రం



రాయచోటిలో కొవ్వొత్తులు వెలగించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



అద్దంకిలో కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబుకు మద్దతు పలుకుతున్న కార్యకర్తలు



ఒంగోలు పట్టణంలో కార్యకర్తల నిరసన



మచిలీపట్నంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన చేపట్టిన కార్యకర్తలు



శ్రీశైలంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతున్న చిత్రం



రామచంద్రపురంలో కుటుంబ సభ్యులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలుపుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం



కిలిగిరిలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



అన్నమయ్య జిల్లా కమ్మపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

# చంద్రుడు రావాలి.. వెలుగు తేవాలి!





నంద్యాలతో కార్యకర్తలతో కలిసి కాగాడాల ప్రదర్శన చేపట్టిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ



చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



గోపాలపురంలో శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న మద్దిపాటి వెంకటరాజు



నందికొట్కూరు పట్టణంలో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల కొవ్వొత్తుల నిరసన



పాణ్యంలో కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న గౌరు చరితరెడ్డి



కాంతితో క్రాంతితో కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తుల నిరసన చేపడుతున్న కడియాల ఆస్పత్రి సిబ్బంది



గుంటూరులో కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



నంద్యాలలో కాంతితో క్రాంతి కార్యక్రమం చేపడుతున్న కార్యకర్తలు



మడకశిరలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



డోన్‌లో కాగాడాల ప్రదర్శన చేపడుతున్న కార్యకర్తలు



కిరిగిరిలో ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



చీరాలలో ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన చేపడుతున్న కార్యకర్తలు



కురుపాంలో చంద్రబాబుకు మద్దతుగా కాగాడాల ప్రదర్శన చేపడుతున్న కార్యకర్తలు



కైకలూరులో టీడీపీ కార్యకర్తల కాగాడాల ప్రదర్శన



విజయవాడలో రోడ్డుపై కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు

# చంద్రుడు రావాలి.. వెలుగు తేవాలి!





బి.కొత్తకోట చంద్రబాబుకు మద్దతుగా నిరసన వ్యక్తం చేస్తున్న




నూజివీడులో ముద్దరబోయిన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తుల నిరసన చేపడుతున్న కార్యకర్తలు



బిమడోలులో మనుమలతో కలిసి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న గన్ని వీరాంజనేయులు



పర్చూరులో చంద్రబాబుకు మద్దతుగా నిరసన తెలుపుతున్న చిన్నారులు



యర్రగొండపాలెంలో శ్రేణులతో కలిసి కొవ్వొత్తుల నిరసన చేపడుతున్న గూడూరి ఎరిక్షన్ బాబు



బాపట్లలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



కోడూరులో సెల్‌ఫోన్‌తో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



మార్కాపురంలో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తుల నిరసన చేపడుతున్న కార్యకర్తలు



మండిపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన చేపడుతున్న కార్యకర్తలు



తంబళపల్లె నియోజకవర్గంలో టీడీపీ మహిళా నేత యస్.యం.పర్వీన్ తాజ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



మదనపల్లెలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు




గూడూరులో బాబుతో మేము సైతం అంటూ దీపాలు వెలగించి నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



గిద్దలూరులో ముత్తమల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన



అరకులో మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

# చంద్రుడు రావాలి.. వెలుగు తేవాలి!





సూళ్లూరుపేట నియోజకవర్గంలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



సర్వేపల్లిలో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



నెల్లూరులో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన చేపడుతున్న కార్యకర్తలు





కొవ్వూరు నియోజకవర్గం ఊనగట్ల గ్రామంలో మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ కాగాడాల నిరసన ప్రదర్శన



తాడేపల్లి యానాది కాలనీలో కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న ప్రజలు



చంద్రబాబుకు మద్దతుగా దీపాలు వెలిగించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



చంద్రబాబుకు మద్దతుగా రాజధాని అమరావతి రైతుల కొవ్వొత్తుల నిరసన



తెనాలిలో శ్రేణులతో కలిసి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజా



అనంతపురం అర్బన్‌లో కార్యకర్తలతో కలిసి కాగాడాలతో నిరసన చేపడుతున్న ప్రభాకర్ చౌదరి





టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కాగాడాల ప్రదర్శన



కమలాపురంలో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు





మైదుకూరులో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తుల నిరసన ర్యాలీ



జమ్మలమడుగులో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



యర్రగుంట్లలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న ఓ కుటుంబం

# కబడ్డీ ఫైనల్స్‌లో హైడ్రామా..

- గంటపాటు ఆట సస్పెండ్
- చివరకు భారత్‌కు పసిడి పతకం






చైనా : ఆసియా క్రీడల్లో భాగంగా భారత్, ఇరాన్ మధ్య జరిగిన కబడ్డీ ఫైనల్స్‌లో హైడ్రామా చోటుచేసుకుంది. ఇరు జట్లు పోటా పోటీగా తలపడ్డాయి. పాయింట్లు సమానంగా వచ్చాయి. కానీ ఒక రూల్ దగ్గర వివాదం ఏర్పడింది. పాత రూల్ పాటించాలా...లేదా కొత్త రూల్ పాటించాలా అని అధికారులు తెగ సంప్రదింపులు చేశారు. ఈ క్రమంలో గంట పాటు ఆటను సస్పెండ్ చేశారు. చివరకు భారత్‌ను విజేతగా ప్రకటించి పసిడి పతకం అందజేశారు.

**వివాదం ఇలా మొదలైంది..**

ఫైనల్ మ్యాచ్ అప్పటి వరకు ఉత్కంఠగా సాగింది. ఆట ముగియడానికి 65 సెకన్ల సమయం మాత్రమే ఉంది. అప్పుడు భారత కెప్టెన్ పవన్ రైడ్‌కు వెళుతున్నాడు. ఈ రైడ్ భారత్‌కు డూర్ అండ్ డై లాంటిది. రైడ్‌కు వెళ్లిన పవన్ ప్రత్యర్థి ఆటగాళ్లను టచ్ చేయకుండా లాబీలోకి వెళ్లిపోయాడు. అతనితోపాటు మరో ఇరాన్ ఆటగాళ్లు కూడా పవన్‌ను టచ్ చేయకుండానే లాబీలోకి వెళ్లారు.

అంతర్జాతీయ కబడ్డీ ఫెడరేషన్ రూల్ ప్రకారం లాబీలోకి ఎవ్వరూ వెళ్లకూడదు. వెళితే ప్రత్యర్థికి పాయింట్లు వస్తాయి. అలాగే రైడర్‌ను టచ్ చేసి డిఫెండర్లు లాబీలోకి వెళ్లినా రైడర్ టీమ్‌కు పాయింట్లు వస్తాయి. కానీ ప్రో కబడ్డీ లీగ్‌లో మాత్రం ఈ రూల్‌ను మార్చారు. పాత రూల్ డిఫెండర్లుకు నష్టం చేసేలా ఉందని భావించి ధపిటండర్ లాబీలోకి వెళ్లినా ప్రత్యర్థికి పాయింట్లు రావని స్పష్టం చేశారు.

పాత రూల్ ప్రకారం తమకు పాయింట్లు రావాలని భారత్ ఆటగాళ్లు పట్టుబట్టారు. కానీ కొత్త రూల్‌నే అమలు చేయాలని ఇరాన్ జట్టు పట్టుబట్టింది. ఇరు జట్ల మధ్య వాగ్వాదం జరిగింది. మ్యాచ్ నిర్వాహకులు పలుసార్లు సంప్రదింపులు జరిపారు. ఈలోపు గంట పాటు మ్యాచ్‌ను సస్పెండ్ చేశారు. అ తర్వాత ఇరాన్‌కు ఒక పాయింట్, భారత్‌కు నాలుగు పాయింట్లు ఇచ్చారు. దీంతో 33-29 పాయింట్ల తేడాతో భారత్ విజయం సాధించి పసిడి పతకం అందుకుంది.

## ఎర్రకోట ప్రసంగంలో హామీలపై ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: అధికారులతో శనివారంనాడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక సమావేశం ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగంలో ఇచ్చిన హామీల ప్రగతిని ఈ సందర్భంగా ప్రధాని సమీక్షించారు.
ప్రధాని ఎర్రకోట ప్రసంగంలో పేద, మధ్య తరగతి ప్రజలకు సొంత ఇంటి కలను నేరవేర్చుతామని హామీ ఇచ్చారు. బ్యాంకు రుణాలు, వడ్డీలో ఉపశమనం కల్పించేందుకు గృహ రుణంపై వడ్డీ రాయితీ పథకాన్ని తెస్తామని ప్రకటించారు. ఈ హామీలను అమలు చేసేందుకు అవసరమన విధి విధానాలు, అమలు గురించి అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ప్రధాని చర్చించారు. ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా, కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌతా, పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గృహాలకు సౌర విద్యుత్ పథకం అమలుపైన కూడా అధికారులతో మోదీ సమీక్షించారు.

ప్రధాని ఎర్రకోట ప్రసంగంలో ప్రధానంగా సిటీల్లో నివసిస్తున్న బలహీన వర్గాల సమస్యలను ప్రస్తావించారు. మధ్యతరగతి ప్రజానీకం సొంత ఇల్లు కలను సాకారం చేయాలనుకుంటున్నామని చెప్పారు. ఇన్‌కమ్ టాక్స్ బ్రాకెట్‌ను రూ.2 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచుతామని, ఇందువల్ల జీతాలపై బతికే మధ్యతరగతి వర్గానికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. 2014కు ముందు ఇంటర్నెట్ డాటా చాలా ఖరీదైన వ్యవహారంగా ఉండేదని, ప్రపంచంలోనే అత్యంత చవకగా ఇంటర్నెట్ డాటా అందిస్తున్నామన్నారు. ఇందువల్ల కుటుంబ సేవింగ్స్ పెరిగాయని అన్నారు.

## ఆసియాడ్‌లో సాత్విక్-చిరాగ్ జోడికి గోల్డ్

### బ్యాడ్మింటన్‌లో తొలి పసిడిపతకంగా రికార్డ్



చైనా: ఆసియా గేమ్స్ 2023లో భారత్ బ్యాడ్మింటన్ పురుషుల జోడి సాత్విక్-చిరాగ్ శెట్టి జోడి రికార్డు సృష్టించారు.
ఆసియాడ్ చరిత్రలో బ్యాడ్మింటన్‌లో గోల్డ్ గెలిచిన తొలి భారతీయులుగా నిలిచారు. శనివారం జరిగిన బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ మ్యాచ్‌లో కొరియా జంటపై సునాయస విజయం సాధించారు. 21-18,21-16 తేడాతో వరుస సెట్లలో గెలిచి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నారు. కొరియా జంట చోయి సోల్-కిమ్ హున్ జంటకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. తమ అటాకింగ్ ఆటతో చూడముచ్చటైన షాట్లతో ప్రేక్షకులకు మంచి అనుభవాన్ని పంచారు. అంతకుముందు సెమీ ఫైనల్స్‌లో మలేషియాకు చెందిన ప్రపంచ ఛాంపియన్లను ఓడిరచారు.

## టాటా చేతిలోకి ఎయిర్ ఇండియా.. లోగో, డిజైన్లలో మార్పు




ఢిల్లీ : టాటా గ్రూప్ చేత కొనుగోలు చేయబడిన తర్వాత ఎయిర్ ఇండియా తన లోగోని, డిజైన్ ని మార్చి వేసింది. ఇందుకు సంబంధించిన విమానం ఫస్ట్ లుక్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫ్రాన్స్‌లోని టౌలౌస్‌లోని పెయింట్ షాప్‌లో పార్క్ చేసిన ఏ-350 విమానం చిత్రాలను ఎయిర్ ఇండియా పోస్ట్ చేసింది. ఈ శీతాకాలంలో విమానం భారత్‌కు చేరుకోనుందని అందులో పేర్కొంది. ఎయిర్ ఇండియా శనివారం తన విమానం యొక్క ఫస్ట్ లుక్‌ను షేర్ చేసింది. కొత్త లోగో ఎరుపు, తెలుపు మరియు ఊదా రంగులతో ఎయిర్‌లైన్ యొక్క ఐకానిక్ మహారాజా మస్కట్‌ను ఆధునికంగా తీసుకుంది.

కొత్త లోగోను ఆవిష్కరించిన టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ కొత్త లోగో "అపరిమిత అవకాశాలను సూచిస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. టాటా సన్స్ ఎయిర్ ఇండియాను జనవరి 2022లో తన పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ టాలేస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా కొనుగోలు చేసింది. తదనంతరం, ఎయిర్ ఇండియా మరియు టాటా సన్స్ యొక్క మరొక అనుబంధ సంస్థ విస్తారాలను విలీనం చేసి మరింత ఏకీకృత సంస్థను రూపొందించనున్నట్లు ప్రకటించారు. ఈ విలీనం మార్చి 2024 నాటికి పూర్తవుతుందని సమాచారం.

## ఐపీసీని మార్చాల్సిందే: అమిత్ షా




డెహ్రాడూన్: ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ చట్టాలను వేరే కొత్త చట్టాలతో మార్పు చేయాల్సిన అవసరాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు. నేరాల స్థాయిలో మార్పుల దృష్ట్యా ఏ చట్టానికైనా 50 ఏళ్ల తర్వాత గడువు తీరిపోతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే పద్ధతులు కూడా మారాల్సి ఉంటుందని చెప్పారు. శనివారంనాడిక్కడ జరిగిన 49వ ఆల్ ఇండియా పోలీస్ సైన్స్ కాంగ్రెస్‌లో అమిత్‌షా మాట్లాడుతూ, 1860 నుంచి ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లో ఎలాంటి మార్పులు జరగలేదన్నారు. ఐపీసీకి బదులుగా భారతీయ న్యాయ సంహిత, సీఆర్‌పీఎఫ్ స్థానే భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఎవిడెన్స్ యాక్ట్‌ను భారతీయ సాక్షగా మార్చే విషయం పార్లమెంటరీ ప్యానల్ పరిశీలనలో ఉందని అమిత్‌షా చెప్పారు. పార్లమెంటులో ఆమోదం పొందగానే మూడు పాత కోడ్?ల స్థానే కొత్త కోడ్ తీసుకువస్తామని అన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి, ఎలాంటి జాప్యం జరక్కుండా చూడడానికి ఈ చట్టాలు ఉపకరిస్తాయని చెప్పారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ సైన్స్ ప్రధానంగా 5జి యుగంలో పోలిసింగ్, నార్కోటిక్స్, సోషల్ మీడియా సవాళ్లు, కమ్యూనిటీ పోలిసింగ్, అంతర్గత భద్రత, పోలీసులు, సీఆర్‌పీఎఫ్ మధ్య సమన్వయం వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తోందన్నారు. దేశ అంతర్గత భద్రత, శాంతి భద్రతలు, సరిహద్దు భద్రత వంటివి కూడా ప్రధాన చర్చనీయాంశాలని చెప్పారు.



# ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం కారణంగా 300 మందికి పైగా మృతి

**ఇజ్రాయెల్‌పై 20 నిమిషాల్లో 5,000 రాకెట్లతో హమాస్ దాడి - ఇజ్రాయిల్‌లోని భారతీయులకు కేంద్రం అలర్ట్**



ఇజ్రాయెల్‌పై 20 నిమిషాల్లో 5,000 రాకెట్లతో హమాస్ దాడి

ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూప్ హమాస్‌కు చెందిన డజన్ల కొద్దీ మిలిటెంట్లు దక్షిణ ఇజ్రాయెల్‌లో ఆకస్మిక దాడికి దిగారు. దాడులు, ప్రతిదాడులతో ఇజ్రాయెల్, గాజా ప్రాంతాలు దద్దరిల్లాయి. తొలుత ఇజ్రాయెల్పై హమాస్ మిలిటెంట్లు వేల సంఖ్యలో రాకెట్లను ప్రయోగించి, దేశంలోకి చొరబడి విధ్వంసం సృష్టించగా.. వైమానిక దాడులతో ఇజ్రాయెల్ దీటుగా స్పందించింది. ఈ క్రమంలో ఇరువైపులా భారీగా ప్రాణనష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. హమాస్ దాడుల్లో దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయినట్లు టెల్‌అవీవ్ వెల్లడించగా.. గాజా స్ట్రిప్లో మృతుల సంఖ్య మరింత ఎక్కువగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 198 మంది చనిపోయినట్లు పాలస్తీనా వైద్య విభాగం వెల్లడించింది. 1600కు పైగా స్థానికులు గాయపడ్డారని తెలిపింది.

జనం ఇళ్లలో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. హమాస్ మిలిటెంట్ల ఆకస్మిక దాడి నేపథ్యంలో ఇజ్రాయెల్ " జాతీయ అత్యవసర పరిస్థితి "ని ప్రకటించింది. నివేదిక ప్రకారం.. దుండగులు కనీసం 198 మంది ఇజ్రాయిలీలను మరణించగా.. 1600 మందికి పైగా గాయపడ్డారు. ఉగ్రవాదులు కొంతమంది పౌరులను బందీలుగా ఉంచారు. ఇజ్రాయెల్‌పై పాలస్తీనా ఆధారిత హమాస్ గ్రూపు దాడులు చేస్తున్న తంత నేపథ్యంలో 'యుద్ధ స్థితి' దృష్ట్యా అప్రమత్తంగా ఉం దాలని భారత ప్రభుత్వం ఇజ్రాయెల్లోని తమ పౌరులను కోరింది. గాజా నుండి హమాస్ మిలిటెంట్ల భారీ దాడి తరువాత ఇజ్రాయెల్లో 'యుద్ధ స్థితి' ప్రకటించబడినం దున ఇజ్రాయెల్లోని భారత రాయబార కార్యాలయం భారతీయ పౌరులకు శనివారం ఒక సలహా జారీ చేసిం ది. ఇజ్రాయెల్లోని భారతీయులు అనవసరమైన కదలికలను నివారిం చాలని, భద్రతా ప్రోటోకాల్‌ను పాటించాలని అధికారులు కోరారు.

భారత రాయబార కార్యాలయం ప్రకారం, "ఇజ్రాయెల్లో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, ఇజ్రాయెల్లోని భారతీయ పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల సలహా మేరకు భద్రతా ప్రోటోకాల్లను పాటించాలని అభ్యర్థించారు. దయచేసి జాగ్రత్తగా ఉండండి, అనవసరమైన కదలికలను నివారించండి, భద్రతా ఆశ్రయాలకు దగ్గరగా ఉండండి. భారత రాయబార కార్యాలయం నుండి తదుపరి ప్రకటనను చదవండి, దయచేసి ఇజ్రాయెలీ హోరీమ్ ఫ్రంట్ కమాండ్ వెబ్‌సైట్ (https://www.oref.org.ilen) లేదా వారి బ్రోచర్ను చూడండి. అత్యవసర పరిస్థితుల్లో మమ్మల్ని +97235226748లో సంప్రదించండి లేదా cons1.telaviva@mea.gov.in సందేశం పంపండి. ఏదైనా తదుపరి మార్గదర్శకత్వం కోసం ఎంబసీ సిబ్బంది మీ వద్దే ఉంటారు.

# దక్షిణ మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం

**- 18 మంది మృతి, 27 మంది గాయాలు**

దక్షిణ మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ బస్సు ప్రమాదంలో 18 మంది వెనిజులా, హైతీ ప్రయాణీకులు మరణించగా, మరో 27మంది గాయపడ్డారు. ఓక్సాకా రాష్ట్రంలోని అటార్నీ జనరల్ కార్యాలయం ప్రకారం, మృతుల్లో 13 మంది పురుషులు, ఇద్దరు మహిళలు మరియు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఓక్సాకా, పొరుగు రాష్ట్రమైన ప్యూబ్లాను కలిపే హైవేపై తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని పేర్కొంది. సమాచారం ప్రకారం, గాయపడిన 27 మందిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. అయితే వారు ఏ దేశం నుండి వచ్చారో చెప్పలేదు. రాష్ట్ర అధికారులు విడుదల చేసిన చిత్రాలు కొండల గుండా వెళ్లే హైవేపై దాని ప్రక్కన పడి ఉన్న బస్సు శిథిలాలను చూపించాయి. బస్సులో 55 మంది ఉన్నారని ఓక్సాకా పోలీసులు తెలిపారు. వీరిలో ఎక్కువ మంది. వెనిజులాకు చెందిన వారు. వాస్తవానికి, ఓక్సాకా మరియు పొరుగు రాష్ట్రమైన ప్యూబ్లాను కలిపే జాతీయ రహదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. అమెరికా-మెక్సికన్ సరిహద్దుకు చేరుకోవడానికి ప్రయాణికులు మెక్సికో మీదుగా బస్సులో ప్రయాణిస్తారు. అమెరికా-మెక్సికన్ సరిహద్దుకు చేరుకునే ప్రయత్నంలో వివిధ దేశాల నుండి వేలాది మంది వలసదారులు బస్సులు, ప్యాక్ ట్రెలర్లు, సరుకు రవాణా రైళ్లలో మెక్సికో మీదుగా ప్రయాణిస్తున్నారు.

## కెనడాలో కూలిన విమానం..

**- ఇద్దరు భారతీయులు మృతి**



కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. వాంకోవర్‌కు తూర్పున 100 కిలో మీటర్ల దూరంలో పీఏ-34 సెనెకా అనే ట్విన్ ట్రెనింగ్ ఫ్లైట్ చెట్లపొదల్లో కూలిపోయినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించగా.. వారిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వాంకోవర్‌కు తూర్పున 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిల్లివాక్‌లోని స్థానిక విమానాశ్రయానికి సమీపంలో ఈ ఘటన జరిగింది. నివేదికల ఆధారంగా కెనడా రవాణా భద్రతా బోర్డు ఈ ఘటనపై దర్యాప్తు చేయడానికి అధికారులను పంపించింది. పైలట్ సహా ఇతర ఇద్దరు ప్రయాణీకులు అందరూ మరణించారు. రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు బాధితుల కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో ముంబయికి చెందిన అభయ్ గద్రూ, యశ్ విజయ్ రాముగడె ఉన్నారని తెలుస్తోంది. అంతేకాదు వీరిద్దరూ ఒకే ఫ్యామిలీకి చెందిన వారని అక్కడి మీడియా తెలిపింది. అయితే అసలు ప్రమాదం ఎలా జరిగిందనే విషయం తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఘటనా స్థలానికి వెళ్లిన అధికారులు పలు రకాలుగా వివరాలను ఆరా తీసే ప్రయత్నం చేస్తున్నారు.

# ప్రపంచవ్యాప్తంగా వరుస భూకంపాలు

**- అఫ్గానిస్థాన్ 6.3 తీవ్రతతో 14 మంది మృతి, మెక్సికోలో 6.0, నేపాల్‌లో 4.9 భూప్రకంపనలు సంభవించాయి.**

**ప్రపంచవ్యాప్తంగా శనివారం వరుస భూకంపాలు సంభవించాయి. అఫ్గానిస్థాన్, మెక్సికో, నేపాల్‌లోని ప్రజలు.. భూ ప్రకంపనలకు హడలెత్తిపోయారు.**

ఆఫ్ఘనిస్తాన్: పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లో శనివారం 6.3 తీవ్రతతో సంభవించిన భూకంపం వల్ల 14 మంది మృతిచెందగా, 78 మంది గాయపడ్డారు,



కూలిపోయిన భవనాల కింద ప్రజలు సమాధి అయినట్లు నివేదికల మధ్య మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హెరాత్ ప్రావిన్స్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ మహ్మద్ తలేబ్ షాహిద్ మీడియాతో మాట్లాడుతూ, "ఇవి ఇప్పటివరకు కేంద్ర ఆసుపత్రికి తీసుకువచ్చిన సంఖ్యలు, అయితే ఇది చివరి సంఖ్య కాదు". "శిథిలాల కింద ప్రజలు ఖననం చేయబడినట్లు మాకు సమాచారం ఉందన్నారు. భూకంప కేంద్రం ఈ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హెరాత్కు వాయువ్యంగా 40 కిలోమీటర్లు (25 మైళ్ళు) ఉంది, 5.5, 4.7, 6.3, 5.9, 4.6 తీవ్రతలతో ఐదు సార్లు భూకంపాలు సంభవించాయని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే



తెలిపింది. తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకారం, భూకంపాలు ప్రారంభమైనప్పుడు ఉదయం 11:00 గంటలకు నగరంలోని నివాసితులు, దుకాణదారులు భవనాల నుండి పారిపోయారని, దీనివల్ల 25 మంది గాయపడ్డారు మరియు ఒక వ్యక్తి మరణించారు. 45 ఏళ్ల హెరాత్ నివాసి బషీర్ అహ్మద్ మీడియాతో మాట్లాడుతూ, "మేము మా కార్యాలయంలో ఉన్నాము, భవనం అకస్మాత్తుగా వణుకుతోంది." "వాల్ ప్లాస్టర్లు పడిపోవడం ప్రారంభించాయి, గోడలు పగుళ్లు వచ్చాయి. కొన్ని గోడలు, భవనం యొక్క భాగాలు కూలిపోయాయి.

**మెక్సికో:** మెక్సికోలోని ఓక్సాకా అనే ప్రాంతంలో స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి భూకంపం సంభవించింది. రిక్టార్ స్కేల్‌పై దీని తీవ్రత 6.0గా నమోదైంది. భూకంపం ధాటికి పలు భవనాలు ధ్వంసమైనట్టు, కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సేవలు నిలిచిపోయినట్టు తెలుస్తోంది.

**నేపాల్:** నేపాల్‌లో స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం 11:30 గంటలకు భూకంపం సంభవించింది. రిక్టార్ స్కేల్‌పై దీని తీవ్రత 4.9గా నమోదైంది. భూమికి 10కి.మీల లోతున భూ ప్రకంపనలు వెలుగులోకి వచ్చాయి. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలాజీ వెల్లడించింది.

# సింగపూర్‌లో కొత్త కరోనా మహమ్మారి వ్యాప్తి

సింగపూర్ దేశంలో కొత్తగా మరో కోవిడ్-19 వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఇటీవల ఎక్కువ మంది ప్రజలు కొవిడ్ బారిన పడుతున్నారు. రోజువారీ కేసులు మూడు వారాల క్రితం 1,000 నమోదు కాగా, గత రెండు వారాల్లో కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య 2,000కి పెరిగింది. కొత్త కొవిడ్ వేవ్ ప్రభావం వల్ల ఎక్కువ మంది రోగులు ఆసుపత్రిలో చేరే అవకాశం ఉందని సింగపూర్ ఆరోగ్యశాఖ మంత్రి ఓంగ్ యే కుంగ్ చెప్పారు. అయితే ప్రభుత్వం ఈ కేసుల వ్యాప్తిని ఎండమిక్ డిసీజ్ గా పరిగణిస్తుందని మంత్రి తెలిపారు. సింగపూర్ దేశంలో ఇటీవల ఈజీ.5, దీని సబ్ వేరియెంట్ హెచ్‌కే.3, ఎక్స్ బీబీ ఓమైక్రాన్ వేరియెంట్ వ్యాప్తి చెందుతోంది. మార్చి నుంచి ఏప్రిల్ వరకు సంభవించిన చివరి వేవ్ మాదిరిగా ఎటువంటి సామాజిక ఆంక్షలు విధించే ప్రణాళికలు లేవని మంత్రి పేర్కొన్నారు. ఏప్రిల్‌లో గరిష్ఠ స్థాయిలో, ఇన్‌ఫెక్షన్ల సంఖ్య రోజుకు 4,000 కేసులకు పెరిగింది. మునుపటి కొవిడ్ వేరియెంట్‌లతో పోలిస్తే కొత్త వేరియెంట్‌లు తీవ్రమైన అనారోగ్యాలకు దారితీసే అవకాశం ఉందని సూచించడానికి ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కొత్త వేరియంట్ల ద్వారా కొవిడ్ సంక్రమిస్తే తీవ్రమైన అనారోగ్యాల నుంచి మనల్ని రక్షించడంలో ప్రస్తుత వ్యాక్సిన్‌లు బాగా పనిచేస్తాయి" అని ఆరోగ్యశాఖ మంత్రి చెప్పారు. రాబోయే రోజుల్లో కొవిడ్ కేసులతో ఎక్కువ మంది రోగులు ఆసుపత్రుల్లో చేరే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



మంత్రి సూచించారు. సింగపూర్ దేశంలోని సీనియర్ సిటిజన్లు, దీర్ఘకాల వ్యాధులున్న రోగులు బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కోరారు. వృద్ధులు, రోగాలున్న వారు ఏడాదికి ఒకసారి కరోనా టీకా తీసుకోవాలని మంత్రి సలహా ఇచ్చారు. కొవిడ్ మహమ్మారి సంక్షోభం నుంచి బయటపడేందుకు సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వశాఖ టీకా కేంద్రాల్లో ఉచితంగా టీకాలు వేస్తూనే ఉందని ఆరోగ్య శాఖ మంత్రి ఓంగ్ యే కుంగ్ వివరించారు.


ఒక్క ఆధారం కూడా లేకుండా
నిజాయితీని
నిర్బంధించి
29 రోజులు
అక్టోబర్ 07, 2023